

16వ పేజీలో...


## అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- పట్టుదలతో శిక్షణను పూర్తిచేసుకోవాలి
- మణుగూరు ప్రభుత్వ ఐటీఐని సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్08 :
ప్రభుత్వం కల్పించే అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలని,


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

మంగళవారం 09, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు



# నేను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా..

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సంచలనమైన వ్యాఖ్యలు చేశారు. నేను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని ...! అభివృద్ధి కోసం అన్ని పార్టీలతో ఉంటానని ...! బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి నేను రాజీనామా చేయలేదని ..! కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పొందలేదని ...! ముఖ్యమంత్రిని కలవడానికి కారణం కేవలం వరదల వలన దెబ్బ తిన్న రోడ్లకు మరమ్మత్తులు చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరేందుకేనని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపాయి...!

- అభివృద్ధి కోసం అన్ని పార్టీలతో ఉంటా
- బీఆర్ఎస్ సభ్యత్వానికి నేను రాజీనామా చెయ్యలే ..
- కాంగ్రెస్ సభ్యత్వం పొందలే
- సంచలన వ్యాఖ్యలు చేసిన భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం
- తీవ్ర విస్మయానికి గురైన భద్రాద్రి వాసులు
- డా.తెల్లంది నరం లేని నాలుక అంటూ పలువురు మండిపాటు

పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడుగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మొదట ఆయనతోనే వైఎస్సార్‌సీపీ, ఆ తరువాత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనూహ్య రాజకీయ పరిస్థితుల దృష్ట్యా పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోగా ఆయనతోనే ఖమ్మంలో జరిగిన ఒక


2 లో..




# హాఫ్‌టైప్ అవస్థలపై నిజనిర్ధారణ.. అనివార్యం

- పామాయిల్ రైతుల్లో ఆత్మస్థైర్యం అవసరం
- కారణాలేవైనా ఉత్పత్తిదారుల సంక్షేమం ప్రధానం
- ఫ్యాక్టరీల ప్రాసెసింగ్ సామర్థ్యం ఎందుకు పెరగలేదు
- తన హయాంలో దీనికోసం అంతా సిద్ధం చేశాం కదా
- తర్వాత ఏం జరిగిందో తెలియడంలేదు
- పెరిగిపోతున్న ఎరైవల్స్‌ని ఎలా తట్టుకుంటారు
- ఆయిల్‌ఫెడ్‌ని పోగొట్టుకుంటే మనకే నష్టం
- పేటలో రిఫైనరీ శ్రేయస్కరం కాదు
- తానేనాడూ లాభాపేక్షతో పనిచేయలేదు
- ప్రభాతవార్తతో మాజీ ఆయిల్‌ఫెడ్ చైర్మెన్ కంచర్ల




2 లో..


అశ్వారావుపేట/ప్రభాతవార్త
కారణాలేవైనా బాధ్య తెవరిదైనా, హాఫ్‌టైప్ పామాయిల్ మొక్కల సంక్షోభం మీద నిపుణుల కమిటీతో నిజనిర్ధారణ బయటకు తేవాల్సిన అవసరం ఉన్నదని తెలంగాణా ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అభిప్రాయ పడ్డారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడుతూ.,ఏదైనా కొన్ని బ్యాచ్‌ల్లో జన్యు




2వ పేజీలో...


# జూన్ మాసంలోగా మున్నేరు రిటైనింగ్ వాల్ తీగల వంతెన పూర్తి చేయాలి

- 690 కోట్ల తో మున్నేరుకు రిటైనింగ్ వాల్
- గత వరదల్లో జరిగిన నష్టం మళ్ళీ జరగొద్దు
- ఖమ్మంకు ట్రాఫిక్ సమస్య లేకుండా జాతీయ రహదారుల నిర్మాణాలు
- రూ.180 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణాలు
- విలేకరుల సమావేశంలోరాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం,బ్యూరో సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:
అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

# ఇరు కుటుంబాల మధ్య చిచ్చుపెట్టిన భూసేకరణ

- పలువురికి తీవ్ర గాయాలు
- ఇద్దరి పరిస్థితి విషమం
- కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్న సీఐ నాగబాబు




2వ పేజీలో...

## నేను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నా

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రత్యేక వేదికపై రాహుల్‌గాంధీ చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో ఉంటే ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం ఉండదని భావించిన డా.తెల్లం వెంకట్రావు వెంటనే బీఆర్ఎస్ పార్టీవైపు జంప్ చేశారు. ఆ సమయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పట్ల గరంగరంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ వెంటనే డా.తెల్లం వెంకట్రావును తమ పార్టీలోకి ఆహ్వానించి ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో తెల్లం పేరును ప్రకటించారు. అదే తరహాలో ఛాలెంజ్‌గా తీసుకుని బీఆర్ఎస్ పార్టీని భద్రాచలం నియోజకవర్గంలో గెలిపించుకున్నారు. అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కేవలం ఒక్క భద్రాచలం నియోజకవర్గంలోనే బీఆర్ఎస్ పార్టీ గెలవడం విశేషం. కానీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకపోవడంతో తన రాజకీయ గురువు అయిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో ఆయన సమక్షంలో మరలా డా.తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ కండువాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా కప్పుకున్నారు.

దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం డా.తెల్లం వెంకట్రావుతో పాటు బీఆర్ఎస్ పార్టీ బీ -ఫామ్‌పై గెలిచి పార్టీ ఫిరాయించిన మరో 9 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలంటూ మొదట హైకోర్టును ఆశ్రయించారు. హై కోర్టును నుంచి బీఆర్ఎస్ పార్టీకు అంత సానుకూలత లభించకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించగా ...

న్యాయనిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని స్పీకర్ బదులిచ్చారు. ఈ తరుణంలో స్పీకర్ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయగా .. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. అక్కడ ఒక మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నలకు భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ఇలా విస్మయానికి గురి చేసే జవాబులు వదిలారు.

**-డా.తెల్లంది నరం లేని నాలుక అంటూ పలువురు మండిపాటు**

నాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధే ఎజెండాగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వెల్లడించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు .. నరం లేని నాలుక వలె నేడు ఈ విధంగా మాట్లాడడమేమిటని పలువురు రాజకీయ విశ్లేషకులు, ప్రజలు మండిపడుతున్నారు. ఈ అంశంపై పలువురు స్థానిక బీఆర్ఎస్ నేతలు స్పందిస్తూ డా.తెల్లం వెంకట్రావుకు ఎటు అనుకూలంగా ఉంటే అటు సులువుగా ప్లేట్ తిప్పేస్తుంటారని, నమ్మి ఆహ్వానించి, గెలిపించిన పార్టీని, కార్యకర్తలను మోసం చేసి వెళ్ళడం ... ఇప్పుడు మా పార్టీలోనే ఉన్నానని చెప్పడం విడ్డూరంగా ఉందని సామాజిక మాధ్యమాల్లో విమర్శల వర్షం కురిస్తున్నారు.

ఏది ఏమైనా భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యేల చరిత్రలో ఒక మంచి పేరు, ప్రఖ్యాతలు ఉన్నాయని అటువంటి చరిత్రకు డా.తెల్లం వెంకట్రావు వలన భంగం కలుగుతుందని, ఇప్పటికైనా ఇటువంటి అవకాశవాద వ్యాఖ్యలు మానుకుని ప్రజలకు స్పష్టత ఇవ్వాలని హితవు పలుకుతున్నారు.

## హాఫ్‌టైప్ అవస్థలపై నిజనిర్ధారణ అనివార్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

పరలోపాలు ఉండి ఉండవచ్చని, ఇలాంటి ఇబ్బందులు యాధృచ్ఛికంగా ఎదురైనవే తప్పా., ఉద్దేశ్య పూర్వకం కాదన్నారు. అనేకచోట్ల రైతులు ఈ విషయమై ఫిర్యాదులు చేస్తున్న క్రమంలో అసలందులో ఎంతవరకూ హేతుబద్ధత ఉన్నదో ఖచ్చితంగా సరిచూసుకోవాల్సి ఉందేనని రెడ్డి పేర్కొన్నారు. ఐఐఓపిఆర్ నుంచి ఇద్దరు శాస్త్రవేత్తలు అలానే ఆయిల్‌ఫెడ్ నుంచి మరో ఇద్దరు బాధ్యులతో ఒక నిపుణుల కమిటీని వేసి, వివాదాస్పద తోటల్లోని చెట్లను సంపూర్ణఅధ్యయనం చేయడం ద్వారా లోపాన్ని గ్రహించాలన్నారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా ఉంటే వాస్తవాలు బయటికి వస్తాయని ఆకాంక్షించారు. తదనుగుణ నివేదికల ఆధారంగా బాధితరైతులను ఏదో రూపంలో ఆర్థికంగా ఆదుకోవాలని ప్రస్తుత సర్కార్‌కి కంచర్ల విజ్ఞప్తి చేశారు. రైతుల కష్టంతో లాభాలు కూడగట్టుకున్న వ్యవస్థకి నాలుగైదు కోట్ల రూపాయలు ఇలా వెచ్చిస్తే పెద్దభారమేమీ కాదని కూడా ఆయన సలహాలిచ్చారు. ఇలా చేస్తే "ఏ ఇబ్బంది వచ్చినా ఫెడరేషన్ తమకు తోడుగా ఉంటుందనే" ధైర్యం రైతుల్లో కలుగుతుందని, ఇది పామాయిల్ ఉత్పత్తి వ్యవస్థకు ఎంతో మేలు చేస్తుందని ఆయన వివరించారు. తలచుకుంటే ఇదేమీ పెద్ద పనికూడా కాదని అన్నారు.

**ఫ్యాక్టరీల సామర్థ్యం పెరగకపోవడం ఆందోళనకరం**

అప్పారావుపేట అశ్వారావుపేటల్లోని పామాయిల్ ఫ్యాక్టరీల సామర్థ్యం పెరగకపోవడం ఆందోళన కలిగించే అంశమని ఆయన నొచ్చుకున్నారు. తమ ప్రభుత్వం మారడానికి కొన్ని నెలల ముందు ఈరెండు యూనిట్లకు సంపూర్ణజవజీవాలు నింపేందుకు శాయశక్తులా శ్రమించామని గుర్తుచేశారు. అప్పారావుపేట ని గంటకు 60 టన్నుల నుంచి 90 కి, అలానే అశ్వారావుపేట ని 30 టిపిహెచ్ నుంచి 60 టిపిహెచ్‌కి గానుగ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వ పరంగా అన్ని ఏర్పాట్లూ చేసినతరువాతే దిగిపోయామన్నారు. మరి కారణాలేంటో తెలియడంలేదు గానీ అప్పారావుపేటలో పైన పేర్కొన్నదానికి అనుగుణంగా రోజుకి 1200 టన్నుల ఎఫ్ఎఫ్‌బి క్రషింగ్ కెపాసిటీ నుంచి అది 1800 కి చేరుకోవాల్సి ఉండగా.,ఇప్పటికీ ఆ స్థితికి చేరుకోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదన్నారు. సరిగ్గా ఇక్కడే ఆయన మరో కీలక పాయింట్‌ని యాధాలాపంగా లేవనెత్తుతూ.,గతంలో అప్పారావుపేట యూనిట్‌ని 60టన్నులకి పెంచిన సందర్భంలో పూర్తిస్థాయి ట్రయల్‌రన్ వేయించి సంతృప్తిపొందిన తరువాత మాత్రమే ఆ కాంట్రాక్టర్‌కి బిల్లులు చెల్లించామని కంచర్ల వెల్లడించారు. అదేవిధంగా అశ్వారావుపేట విషయంలోనూ తాను ఛైర్మెన్‌గా ఉన్నప్పుడు దీని గానుగ సామర్థ్యాన్ని కూడా 60టన్నులకు తీసుకుపోయేందుకు అన్నీ సిద్ధంచేశామనీ, మరి ఈరోజెందుకో ఈయూనిట్ ఆపసోపాలుపడుతున్నదన్నారు. ఇలా అయితే రాబోయే రోజుల్లో మరింత ముడిపామాయిల్ ఉత్పత్తులు పెరిగి అదంతా సీజన్లో ఒక్కసారిగా మీదపడితే క్రషింగ్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. దీనివల్ల సరుకు నాణ్యత గణనీయంగా పడిపోయి అమ్మకాలమీద పెను ప్రభావం చూపిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

**రిఫైనరీ సిద్దిపేటలో అయితేనే మంచిది**

ఆయిల్ రిఫైనరీ గురించి కూడా రామకృష్ణారెడ్డి వివరించారు. క్రూడాయిల్ దిగుమతులున్న అశ్వారావుపేట ప్రాంతంలోనే నూనెశుద్ధి ఉండాలని గతంలో తానుకూడా ముఖ్యమంత్రి స్థాయిలో ప్రయత్నం చేశానని అన్నారు. అనేక సాంకేతిక కారణాలు అందుకు సహకరించలేదని నిట్టూర్చారు. ఓ పారిశ్రామిక వేత్త తనవద్దకు వచ్చి "బుగ్గపాడులో" పెట్టుకుంటానని, క్రూడాయిల్ తమకు విక్రయించమని కోరితే సరే ఎవరో ఒకరు ఫ్యాక్టరీల సమీపంలోనే ఉంటుంది కదా అని తానానాడు అగ్రిమెంట్ కూడా సమకూర్చినా చివరికి ఆయన ముందుకురాలేదన్నారు. ఏదిఏమైనా రిఫైనరి సిద్దిపేటలో ఉండటమే మంచిదని, ఎందుకంటే అశ్వారావుపేటలో రిఫైన్ చేసినా, ప్యాకింగ్‌కి మళ్ళీ శివరాంపల్లికి పోవాల్సి ఉందేనని, మనకు పైకి కనిపించని మరెన్నో మార్కెటింగ్ విఘ్నాలు ఇందులో ఉన్నాయని ఆయన చెప్పారు. ఛైర్మెన్‌గా తాను సంస్థమనుగడకోసమే నిరంతరం కృషి చేశానని, ఎక్కడైనా ఎప్పుడైనా అవాంఛనీయ ఒడిదుడుకులుంటే అవి సహజమేనన్నారు. లాభాపేక్షతో ఏనాడూ పనిచేయలేదని, రాష్ట్రవ్యాప్తంగా ఈరోజున 30 జిల్లాల్లో పామాయిల్ విస్తరించిందంటే అందుకు తన చిత్తశుద్ధి పూర్తిగా ఉందని నమ్ముతూ గర్వపడతానని చెప్పుకొచ్చారు. ఛైర్మెన్‌గా బాధ్యతలు తీసుకున్నప్పుడు టిఎస్ ఆయిల్‌ఫెడ్ లాభాలు కేవలం రూ.10కోట్ల లోపే ఉండగా, తన పదవీకాలాంతానికి దీన్ని రూ.100కోట్లు దాటించానన్నారు. తాను నాటిన వృక్షం నీరులేక ఎండుతుంటే చూడలేకే ఇప్పుడీ సలహాలు ఇస్తున్నానని, అంతే తప్ప ఇందులో ఎవరినీ విమర్శించే ఉద్దేశ్యం తనకు లేదని రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

## ఇరు కుటుంబాల మధ్య చిచ్చుపెట్టిన భూసేకరణ

**(మొదటి పేజీ తరువాయి..)**

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, సెప్టెంబర్08 : సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో ఓసీ విస్తరణ కోసం చేపట్టిన భూసేకరణ మూలంగా ఇరు కుటుంబాల మధ్య పెద్ద చిచ్చు చెలరేగింది. కర్రలు, గొడ్డళ్లతో ఒకరిపై ఒకరు దాడిచేసుకోవడంతో పలువురికి తలలు పగలగా.. చేతులు విరిగి ఆస్పత్రి పాలయ్యారు. సోమవారం మణుగూరు మండల పరిధిలోని మల్లెంపాడు ఆయకట్టు భూముల సర్వే సందర్భంగా భూమి మాదంటే మాదంటూ రెండు కుటుంబాలు ఘర్షణకు సిద్ధపడ్డాయి. మణుగూరు మండలం రామానుజవరం రెవెన్యూ గ్రామపరిధిలోని సర్వే నెంబర్ 853, సర్వే నెంబర్ 321, సర్వే నెంబర్ 95లలో 14ఎకరాల భూమి సింగరేణి సంస్థకు రెవెన్యూశాఖ సర్వే చేసి అప్పగించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో భూసర్వేకు రెవెన్యూశాఖ సిద్ధంకాగా.. సర్వే ప్రాంతంలో అధికారుల సమక్షంలోనే రెండు కుటుంబాలు గత 4దశాబ్దాలుగా సదరు భూమిని తామే అనుభవిస్తూ వ్యవసాయం చేసుకుంటున్నామని అధికారులతో ఎంజాయిమెంట్ సర్వేలో పాల్గొన్నారు. తొలుత మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని తమ్మిశెట్టి వెంకటనర్సు కుటుంబం సర్వే చేయించుకునేందుకు ముందుకురాగా.. ఇదే మండల పరిధికి చెందిన చల్లా తిరుపతిరావు కుటుంబం కూడా ఆ భూమి మాదేనని సర్వే మాపేరిటే చేయాలంటూ రెవెన్యూ సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. ఈ క్రమంలో ఇరు కుటుంబాలకు చెందిన వ్యక్తుల మధ్య మాటా మాటా పెరిగి కర్రలు, గొడ్డళ్లతో ఒకరిపై ఒకరు దాడులకు తెగపడడంతో రెవెన్యూ సిబ్బంది పోలీస్‌శాఖకు సమాచారం అందించింది. మణుగూరు సీఐ పాటి నాగబాబు సంఘటనా స్థలానికి చేరుకునే లోపే ఘర్షణ తీవ్రతరమై పలువురికి తలలు పగిలిపోయాయి. నెత్తురు చిందేలా విచక్షణా రహితంగా రెండు కుటుంబాలు కొట్టుకోవడంతో పరిస్థితి విషమించి పోలీసులు వారిని చెదరగొట్టారు. గాయాలపాలైన వారిని వారి కుటుంబసభ్యులు మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించగా తీవ్ర గాయాలపాలై అపస్మారక స్థితిలో ఉన్న తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులతో పాటు మరో ఇద్దరిని మెరుగైన వైద్యచికిత్సల కోసం మణుగూరు వైద్యులు భద్రాచలం రిఫర్‌చేసి అంబులెన్స్‌లో తరలించారు. మిగిలినవారికి కూడా మణుగూరు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. చల్లా తిరుపతి కుటుంబానికి చెందిన వ్యక్తులు కూడా ఈ ఘర్షణలో ఎదుటివర్గం చేసిన దాడిలో గాయాలపాలు కాగా వారికి మణుగూరు ప్రభుత్వ ఆస్పత్రిలోనే చికిత్స అందిస్తున్నారు. ఇరువర్గాలు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు మణుగూరు సీఐ నాగబాబు తెలిపారు.

## జూన్ మాసంలోగా మున్నేరు రిటైనింగ్ వాల్ తీగల వంతెన పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

సోమవారం మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలసి మున్నేరు రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి, ఖిలా రోప్ వే పనుల పురోగతిపై అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. మున్నేరు వరదల నుండి నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా మున్నేరుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామన్నారు. 690 కోట్ల తో మున్నేరుకు ఇరువైపులా 17 కి.మీ. మేర రిటైనింగ్ వాల్ నిర్మాణానికి గాను ఇప్పటివరకు 6.4 కి.మీ. మేర పనులు పూర్తయినట్లు తెలిపారు. మిగులు భూ సేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇరువైపులా పనులు సమాంతరంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. గత వరదల్లో జరిగిన నష్టం మళ్ళీ జరగొద్దని, వచ్చే జూన్ లోపే నిర్మాణం పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలని మంత్రి అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిర్ణీత సమయంలోగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. 180 కోట్లతో చేపడుతున్న పనులు ఇప్పటివరకు 53 శాతం పూర్తయినట్లు తెలిపారు. అగ్రిమెంట్ ప్రకారం మార్చి లోపల పూర్తి అవ్వాల్సి ఉండగా, వర్షాల కారణంగా వచ్చే మే నెలాఖరుకు పూర్తి అవనున్నట్లు మంత్రి అన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం ఖమ్మం ఖిలా పై నిర్మిస్తున్న రోప్ వే కు భూ సేకరణ పూర్తయినట్లు మంత్రి తెలిపారు. 29 కోట్లతో చేపడుతున్న రోప్ వే సివిల్ పనులు నెలాఖరుకు ప్రారంభించి, వచ్చే జూలై నాటికి అగ్రిమెంట్ ప్రకారం మొత్తం పూర్తి చేయాలన్నారు. ఖిలా పై చేపట్టాల్సిన పనుల గురించి ప్రణాళిక చేయాలన్నారు. ఖిలా కు రోడ్ కనెక్టివిటీ విస్తరణ కు చర్యలు చేపట్టాలన్నారు. నగరం చుట్టూ జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మందేవరపల్లి జాతీయ రహదారిపై ధాంసలాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, మున్నేరు పై బ్రిడ్జి పనులు జరుగుతున్నాయన్నారు. కలకత్తా, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ లో సగ భాగం ప్రాంతాలకు ఖమ్మం గుండానే రాకపోకలు ఉంటాయన్నారు. నగరం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. నగరంలోకి రాకుండానే ఆయా గమ్యస్థానాలకు వెళతారని, నగరంలో ట్రాఫిక్ సమస్య ఉండదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కళాశాల, స్వామి నారాయణ్ స్కూల్ లు త్వరలో అందుబాటులోకి వస్తాయని మంత్రి అన్నారు. ఈ సమీక్ష లో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

భవిష్యత్తును బలోపేతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీ సెంటర్లను సందర్శించి పరిశీలించారు. ఐటీఐలలో శిక్షణ పూర్తిచేసిన ప్రతి విద్యార్థికి వివిధ పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులు శిక్షణా కాలంలో కష్టపడి చదివి సంపూర్ణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలను, యూనిఫాంలను ఉచితంగా అందజేస్తామన్నారు. విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఐటీఐకి కావాల్సిన పరికరాలు అందజేస్తామని, అవసరమైన ప్రణాళికలు రూపొందించి అందజేయాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా ఐటీఐలను ఆధునీకరించే క్రమంలో ఏటీసీలను ఏర్పాటుచేయడం జరిగిందని, వీటిల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో పి.వెంకటేశ్వరరావు, ఐటీఐ సూపరింటెండెంట్ జ్యోతిరాణి, ఏటీవోలు జీవీ.కృష్ణారావు, వేణుగోపాల్, ఏటీసీ, ఐటీఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- ఎన్‌సీసీ క్యాంప్ పరిశీలన**

అశ్వాపురం మండలం జగ్గారం గ్రామంలో మణుగూరు తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన తెలంగాణ 11వ ఎన్‌సీసీ ఖమ్మం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాంపును జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. ఈ క్యాంప్ 700మందితో ఈ నెల 17వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ క్యాంప్‌ను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఎన్‌సీసీ శిక్షణ ద్వారా క్రమశిక్షణ, నాయకత్వం, దేశసేవ వంటి విలువలు పెరుగుతాయన్నారు. ఈ ప్రాంతంలోని రథంగుట్ట వంటి సహజ సౌందర్య ప్రదేశాలను ఎన్‌సీసీ అడ్వెంచర్ క్యాంపులకు వినియోగించుకోవచ్చునని, దీని ద్వారా పర్యాటక రంగం మరింత ప్రాధాన్యత పొందుతుందని ఆయన తెలిపారు. తొలుత క్యాంపు కమాండెంట్ కల్నల్ సంజయ్‌కుమార్ భద్ర, క్యాంప్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ నవీన్‌యాదవ్‌లను కలిసి క్యాంప్ వివరాలు, శిక్షణ, శిక్షణ అంనంతరం ఉద్యోగావకాశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు పాత నేరస్తులు అరెస్ట్.

**చైన్ స్నాచింగ్ లు, తాళం వేసి ఉన్న ఇళ్లల్లో దొంగతనాలు.**

**ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 26 చోరీ కేసులు.**

**రూ 16 లక్షల చోరీ సొత్తు రికవరీ.**

**విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి, సిసిఎస్ ఏసిపి సర్వర్.**

ఖమ్మం క్రైమ్, ప్రభాత వార్త.

ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వరుస చోరీలకు పాల్పడుతూ ప్రజలను బెంబేలెత్తించిన ఇద్దరు పాత నేరస్తులను ఖమ్మం పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి భారీగా చోరీ సొత్తును రికవరీ చేశారు. ఆ వివరాలను ఖమ్మం టౌన్ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టౌన్ ఏసిపి రమణమూర్తి సిసిఎస్ ఏసిపి సర్వర్ తో కలిసి వెల్లడించారు. ఖమ్మం నగరం ముస్తాఫానగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న చల్లా వెంకటేశ్వర్లు గత కొంతకాలం క్రితం అన్నపురెడ్డిపల్లి నుంచి ఇక్కడకు మకాం మార్చి కారు డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. భద్రాచలం శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన దేవన బోయిన మహేష్ బాతు బట్టల షాపు సేల్స్ మెన్ లు జల్సాలు చేసేందుకు డబ్బులు అవసరం పడటంతో చోరీల బాట పట్టారు. గతంలోనూ పలుచోరీ కేసుల్లో అరెస్టు అయ్యి, జైలుకు వెళ్లి వచ్చినా వారు తీరు మార్చుకోలేదు. చైన్ స్నాచింగ్ లు, రాత్రిపూట ఇళ్ల తాళాలు పగలగొట్టి దొంగతనాల కు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో ఖమ్మం వన్ టౌన్, టూ టౌన్, అర్బన్ పరిధిలో వరుస చోరీల కు పాల్పడుతుండడంతో నిఘా పెట్టిన పోలీసులకు సోమవారం ఖమ్మం నూతన బస్టాండ్ వెనుక ఎన్ ఎస్ టి రోడ్డులో ఖమ్మం టూ టౌన్ సిఐ బాలకృష్ణ వాన తనిఖీలు జరుపుతుండగా నిందితులు తారసపడ్డారని, పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నం చేయగా వారిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయడంతో వారి వద్ద ఉన్న బ్యాగులో చోరీకి సంబంధించిన వస్తువులు లభించాయన్నారు. నిందితులుగత మే 14వ తేదీన ఖమ్మం బైపాస్ రోడ్ లో చైన్ స్నాచింగ్, మార్చి 12వ తేదీన రోటరీ నగర్ లో ఇంటి తాళం పగులగొట్టి చోరీ, గత ఏప్రిల్ 8వ తేదీన మామిళ్లగూడెంలో మహిళ మెడలో గల చైన్ స్నాచింగ్, జూలై 4వ తేదీన బ్యాంకు కాలనీలో ఇంటి తాళం పగులగొట్టి చోరీ, అదే నెల 27వ తేదీన సహకార నగర్ లోని ఇంట్లో చోరీ, గత ఫిబ్రవరి 8వ తేదీన సంభాని నగర్ లో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం, గత మే 3వ తేదీన సంభాని నగర్ లోనే మరో ఇంట్లో వీరిద్దరూ దొంగతనానికి పాల్పడ్డారని తెలిపారు . వీటితోపాటు పోలీస్ స్టేషన్ల వారీగా ఖమ్మం 1 టౌన్ పరిధిలో ఐదు, అర్బన్ పరిధిలో నాలుగు, రూరల్ పరిధిలో రెండు, బోనకల్ లో రెండు, కామేపల్లి, వేంసూరు, ఏన్కూరు, సత్తుపల్లి, కొత్తగూడెం3 టౌన్ పరిధిల్లో మొత్తం 26 చోరీలకు పాల్పడ్డారని పేర్కొన్నారు.వారిని విచారించగా 45 గ్రాముల బంగారు నాన్ తాళ్లు, 22 గ్రాముల బంగారు గాజులు, 40 గ్రాముల బంగారు చెయిన్లు, రింగులు, 22 గ్రాముల నాలుగు జతల చెవి దుద్దులు, అరకిలో వెండి ప్లేటు, రెండు మోటార్ సైకిళ్లు, ఒక స్కూటీ, కలర్ టీవి తదితర సామాగ్రి సహా మొత్తం రూ. 16 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వరుస చోరీలకు పాల్పడుతున్న ఈ ఇద్దరు చోరులను చాకచక్యంగా పట్టుకున్న సీఐ బాలక్రిష్ణను, సీసీఎస్ పోలీసు సిబ్బందిని ఏసీపీ రమణమూర్తి, సర్వర్ లు అభినందించారు. ఈ విలేకరుల సమావేశం లో సిఐలు రాజు, కరుణాకర్, భాను ప్రకాష్, బాలకృష్ణ, ఏఎస్ఐ రామకృష్ణ సిబ్బంది జానీపాషా, నరసింహారావు, సుధీర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# ఆర్టీసీ బస్సు ట్రాక్టర్ ఢీ తప్పిన పెను ప్రమాదం

ఆశ్వాపురం,ప్రభాతవార్త,సెప్టెంబర్8



మణుగూరు నుండి కొత్తగూడెం వెళ్ళే ప్రధాన రహదారి పై సోమవారం ఉదయం ఆర్టీసీ బస్సు ట్రాక్టర్ ఢీకొన్నాయి.మణుగూరు నుండి కొత్తగూడెం వైపుగా వెళ్తున్న ఆర్టీసీ బస్సును మణుగూరు వైపు ఇటుక లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ అతి వేగంతో,నిరక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ బైక్ ను ఓవర్ టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టాడు.బస్సు డ్రైవర్ చాకచక్యం తో ప్రాణనష్టం కాకుండా పెనుప్రమాదం తప్పింది.ఈ కారణంగా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.సమాచారం తెలుసుకున్న అశ్వాపురం పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేసి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.బస్సు డ్రైవర్,కండక్టర్,ప్రయాణికులు కోట అనూషకు స్వల్పగాయాలు కావటంతో మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కండక్టర్ జిల్లేపల్లి రవీంద్రాచారి పిర్యాదు మేరకు అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన ట్రాక్టర్

**డ్రైవర్ అతివేగం నిరక్ష్యమ్లే ప్రమాదానికి కారణం అంటున్న స్థానికులు.**

ముదిగొండ ప్రభాతవా



మ్తండల పరిధిలోని అమ్మపేట స్టేజి సమీపంలో ఆగి ఉన్న లారీని ఖమ్మం నుండి వల్లభి వైపు వస్తున్న ట్రాక్టర్ అతివేగంగా వచ్చి ఢీకొనడంతో ట్రాక్టర్ యొక్క ముందు టైర్లు ఊడిపోయాయి అదృష్టవశాతం డ్రైవర్ కి రోడ్డు మీద ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జం ి గలేదు. ప్రయాణికులు తెలిపిన వివరాలు ప్రకారం రోజు ఇసుక ట్రాక్టర్లు అతివేగంగా వెళ్తున్నాయని వాటి పక్కన పోవాలన్న ప్రాణగడం గా ఉంటు ందని తెలిపారు. వీటిపై అధికారులు స్పందించి ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.

# కులం పేరుతో దూషించిన కేసులో నిందుతునికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

కొణిజర్ల మండలం, గుబ్బగుర్తి గ్రామానికి చెందిన నిందితుడు బచ్చు హూస్సెన్ (23 )కి కులం పేరుతో దూషించిన కేసులో ఐదు సంవత్సరాల జైలు శిక్ష తో పాటు రూ 9500/ రూపాయిల జరిమాన విధిస్తూ.. ఖమ్మం ఎస్సి ఎస్టీ కోర్టు జిల్లా న్యాయాధికారి డి. రాంప్రసాద్ సోమవారం తీర్పు చెప్పారని వైరా ఏసీపీ రహేమాన్ తెలిపారు. పిర్యాది కథనం ప్రకారం.. బాధితురాలు ఖమ్మం నుంచి గుబ్బగుర్తి గ్రామానికి నిందితుని ఆటోలో వచ్చింది. ఆటో దిగి ఇంటికి వెళ్లి మరల ఆటోలో తన సామాన్లు మరిచిపోయానని, నిందితునిని అడగగా నిందితుడు కులం పేరుతో దూషించాడని 2312019 న కొణిజర్ల పోలీసులకు పిర్యాదు చేయగా,వారు నిందితునిపై కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ ధాఖలు చేయగా, అట్టి కేసును విచారించిన న్యాయాధికారి నిందితుడిపై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్బి. కృష్ణ మోహన్ వాదించినారు.విచారణ అధికారి అప్పటి వైరా ఏసీపీ ప్రసన్న కుమార్, ప్రస్తుత వైరా ఏసీపీ రహేమాన్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై శ్రీకాంత్,కానిస్టేబుల్ మల్లికార్జున్, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరావు, హోంగార్డ్ పాషాను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.




# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందుబాబులకు కౌన్సిలింగ్ ఇచ్చిన వైరా ఎస్సై రామారావు...!

**మందు ముట్టం..!బండి పట్టం అంటున్న మందుబాబులు..!**

వైరా సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:

వైరా మండల పరిధిలో మద్యం తాగి పట్టుబడ్డ మందుబాబులకు వైరా ఎస్సై రామారావు కౌన్సిలింగ్ నిర్వహించారు.మద్యం తాగి వాహనాలు నడపకండి ప్రమాదాలకు గురికాకండి అని వైరా ఎస్సై పుష్పాల రామారావు



అన్నారు.మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని ఆ ప్రమాదాల వల్ల ఎంత నష్టం జరుగుతోందో ఒకసారి ఆలోచించండి,ఏదైనా జరిగితే మీ కుటుంబం ఎలాంటి నష్టపోతాదో అదే విధంగా ప్రమాదంలో ఎదుటి వారికి కూడా ఏదైనా జరిగితే వారి కుటుంబం ఎంత నష్టపోతుందో ఆలోచించాలి,మద్యం తాగి డ్రైవ్ చేయొద్దు




అని ఆయన వారికి సూచించారు,ఇటీవల కాలంలో మద్యం మత్తులో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని జరిమానా చెల్లించే విధంగా లోకదాలతో పరిష్కరించుకునేందుకు మధిర పంపించడం జరిగింది అన్నారు.ప్రతి ఒక్కరూ వాహనాలు తోలేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని జాగ్రత్తలు లేకపోతే జరిగే ప్రమాదాల వల్ల మనం ఎంతో నష్టపోతామని ఎస్సై రామారావు తెలిపారు. కౌన్సిలింగ్ అనంతరం మందుబాబులు మందు మట్టం బండి పట్టము.. మద్యం సేవించి డ్రైవింగ్ చేయము అని ఎస్ఐ పుష్పాల రామారావుకి మాట ఇచ్చారు..

# మాదారం గోవింద్ తండా గ్రామాల్లో పిచ్చికుక్క దాడి

**ఐదుగురికి గాయాలు. నలుగురినీ ఖమ్మం తరలింపు**

కారేపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలో గల మాదారం గోవింద్ తండా గ్రామాల్లో సోమవారం ఉదయం కుక్క దాడి చేసిన ఘటనలో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా గాయాల పాలైన నలుగురిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మాదారం గ్రామంలో జంగాల కాలనీకి చెందిన ఒక వ్యక్తిపై పిచ్చికుక్క దాడి చేసి అదే గ్రామంలో చాగంటి రవి తన ఇంటి వద్ద పనులు చేసుకుంటున్న క్రమంలో చాతిపై దాడి చేయగా తీవ్ర గాయం అయింది. అదేవిధంగా గోవింద్ తండా గ్రామానికి చెందిన బర్మావత్ రామదాసు మూడు రాంబాయి బానోతు వీరులపై కుక్క దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి నలుగురిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు .మండలంలో వీధి కుక్కలు బెడద తీవ్రంగా ఉండడంతో కుక్కల సంచారం వల్ల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. వీధుల్లో ఎక్కడపడితే అక్కడ ఉండే కుక్కలు దారిన పోయే వారిపై దాడి చేసి కరుస్తున్నాయి. వాహనాలపై వెళ్లే వారిని కూడా వెంబడిం చిగాయప రిస్తున్నాయి. గ్రామాల్లో సాధారణంగా పారిశుధ్య సమస్య అధికంగా ఉంటుంది. దానికంటే కుక్కల బెడదే ఎక్కువగా ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలలకు వెళ్లే పిల్లలు, వృద్ధులు మరింత బెంబేలెత్తుతున్నారు. వాహనాలపై ప్రయాణించే వారిని కుక్కలు గుంపులుగా వెంబడిస్తున్నాయి. కుక్కల సమస్యపై గ్రామస్థులు పంచాయతీల్లో సర్పంచ్లు, కార్యదర్శులకు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ ఫలితం ఉండటం లేదని స్థానికులు అంటున్నారు. గ్రామాల్లో పిచ్చి కుక్కల బెడదనునియంత్రించడానికి అధికారులు యానిమల్ బర్త్ కంట్రోల్ నియమాలను అమలు చేయాలని ప్రజల కోరుతున్నారు. వీధి కుక్కల జనాభాను తగ్గించడానికి టీకాలు వేయ డం, కట్టడి చేయడం వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





# నిమజ్జనం ఘాట్ వద్ద కొనసాగుతున్న విఘ్నేశ్వర ప్రతిమల నిమజ్జనం

**-నేటితో పూర్తయ్యే విధంగా చర్యలు**

**-సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట**

భద్రాచలం, ప్రభాతవార్త :

తొమ్మిది రోజులపాటు వినాయక నవరాత్రులు జరుపుకొని భద్రాచలంలోని గోదావరిలో నిమజ్జనానికి వినాయక ప్రతిమలు వివిధ జిల్లాల నుండి వస్తూనే ఉన్నాయని నేటి లోపు వరకు నిమజ్జన కార్యక్రమం పూర్తి అవుతుందని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట అన్నారు. సోమవారం భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాలలో వినాయక నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క జిల్లాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా భద్రాచలం గోదావరిలో వినాయక ప్రతిమలు



నిమజ్జనం చేయడానికి రావడంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు మరియు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం సహాయంతో భక్త మండలి సభ్యులకు ఇబ్బందులు కలగకుండా నిమజ్జనం చేయడం జరిగిందని, కానీ 20 అడుగుల పైన ఉన్న వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్డీఆర్‌ఎఫ్ బృందం సభ్యులకు సూచించారు. విగ్రహాలను క్రేన్ సహాయంతో తీసేటప్పుడు భక్తులు గాని చూడడానికి వచ్చే ప్రజలు గాని ఎవరూ ఉండకూడదని చాలా జాగ్రత్తగా వారి వాహనాలలో నుంచి తీసి మెల్లగా గోదావరిలో నిమజ్జనం చేయాలని అన్నారు. వినాయక భక్తమండలి సభ్యులు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి అతి భారీ వినాయక ప్రతిమలను సురక్షితంగా నిమజ్జనం చేసే విధంగా అధికారులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎంహెచ్ఓ చైతన్య, ఇరిగేషన్ డిఇ మధు, ఏఈ వెంకటేశం, ఎన్ వి ఐ వెంకట పుల్లయ్య, జిపిఈఓ శ్రీనివాస్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేరెంట్ల కుమార్ రెడ్డి అదృశ్యం

**-ఆచూకీ తెలిస్తే తనకు తెలియజేయండి**

**-విలేకరుల ముందు వేడుకున్న తల్లి నాగమణి**

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:




సారపాక గ్రామానికి చెందిన పేరెంట్ల కుమార్ రెడ్డి తండ్రి పేరు పరదేశి రెడ్డి (లేటు) గత పది సంవత్సరాల నుండి కనబడటం లేదని తల్లి నాగమణి సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల ముందు తెలిపారు. తన కొడుకు సారపాక ఐటీసీ లోని గాయత్రి కాంట్రాక్టు వద్ద డ్రైవర్ గా పనిచేస్తూ ఉండేవాడని పది సంవత్సరాల క్రితమే నా కొడుకు అదృశ్యమయ్యాడని వాపోయారు. ఇప్పటివరకు వెతుకుతూనే ఉన్నానని తన కొడుకు ఆచూకీ తెలియలేదని ఈ పత్రికా ప్రకటన ద్వారా ఆయన తన కొడుకు ఆచూకీ లభిస్తుందని ఆశపడుతున్నానని అన్నారు. కొంతకాలం క్రితం తన భర్త పరదేశి రెడ్డి చనిపోయిన సమయంలోనూ వెతికిన తన కొడుకు రాలేదని ఆ సమయంలో తన కూతురు సంతోష్ లక్ష్మి తల కొరివి పెట్టిందని వాపోయారు. తన కొడుకు ఆచూకీ కొరకు స్థానిక పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు తన కొడుకు వివరాలు తెలిస్తే కింది ఫోన్ నెంబర్ 7032541952 కు తెలియజేయాలని వేడుకున్నారు.

# బీఆర్ఎస్ పార్టీనే ఉన్నానని ఎమ్మెల్యే పేర్కొనడం సిగ్గుచేటు

**-ఎమ్మెల్యేతో పాటు పార్టీ మారిన కార్యకర్తలు ఒకసారి ఆలోచించండి**

**-బీఆర్ఎస్ నేతలు రావులపల్లి, మానె**

చర్ల, ప్రభాతవార్త :

ఆనాడు వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీ మారిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు నేడు అనర్హత వేటు పడుతుంది అనే సరికి నేను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని ఓ మీడియా ప్రతినిధితో చెప్పుకోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణలు అన్నారు. సోమవారం చర్ల మండల కేంద్రంలోని ఆ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ... ఒక సారి పొదెం వీరయ్య వెంట కలిసి నడుస్తానంటావు, మరోసారి బిఆర్ఎస్ లోనే ఉన్నానంటావు, ఒక్క మాట స్థిరంగా లేని అతని మాయమాటలు నమ్మి నాడు పార్టీ మారిన నాయకులు కార్యకర్తలు ఒకసారి ఆలోచన చేయాలని, నిలకడలేని ఈ నాయకుడి మాటలు నమ్మి మీ రాజకీయ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. తన వ్యక్తిగత స్వప్రయోజనాల కోసం పార్టీ మారి కన్నా తల్లి లాంటి పార్టీని వెన్నుపోటుపోడవడం అవుతుందని, కచ్చితంగా అతని గెలుపుకోసం పగలనక రాత్రనక నిద్రాహారాలు మాని కృషిచేసిన కార్యకర్తలు మీరు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు పరిస్థితి అయోమయంగా మారిందని, నిజంగా మీరు బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటే చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ ఆఫీసుకు వచ్చి కండువా వేసుకోండి అప్పుడు నమ్మతామని చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో.కన్వీనర్ ఐనవోలు పవన్ తెలియజేసారు. ప్రజలను మా పార్టీ, నాయకులను, కార్యకర్తలను అయోమయానికి గురి చేయవద్దని, ఇప్పటికే ఏదో ఒక పార్టీని నమ్ముకుని పని చేయాలని తెలిపారు.



# మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలియజేసిన మిషన్ భగీరథ కార్మికులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

గత మూడు రోజులుగా తమ వేతనాల కోసం విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తున్న మిషన్ భగీరథ కార్మికుల వద్దకు వెళ్లి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ కార్మికులతో కలిసి మోకాళ్ళ మీద నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మండల ప్రజల దాహం తీర్చే కార్మికుల ఆకలి బాధల గురించి అధికారులు గాని గుత్తేదారుడుగాని స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. మూడు నెలలు వేతనం చెల్లించకుండా ఇప్పుడు నాలుగో నెల నడుస్తుందని కనీసం కార్మికుల కోరినట్లు రెండు నెలల వేతనమైన చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. వీరికి కనీసం యూనిఫామ్ కానీ,సేఫ్టీ షూ గాని హెల్మెట్ కూడా ఇవ్వకపోవడంతో వీరి భద్రత గాల్లో దీపం లాగా ఉందని ఆయన విమర్శించారు. 24 గంటలు మిషన్ భగీరథ కార్మికులతో పని చేయించుకునే ప్రభుత్వ అధికారులు మాత్రం ప్రతి నెల ఒకటో తారీకు తమ వేతనాలు తీసుకుంటూ కార్మికుల వేతనాల గురించి స్పందించకపోవడం దారుణం అని అన్నారు. చర్ల, దుమ్ముగూడెం మండలాలకి నీరందిస్తున్న మిషన్ భగీరథలో 43 మంది కార్మికులు పనిచేస్తున్నారని వీరికి వెంటనే గుర్తింపు కార్డులు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకి యూరియా లేదు, రహదారులుకి మర్మత్తులు చేపించరు, కార్మికులకి వేతనాలు ఇవ్వరు అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు, పర్ణశాల మాజీ ఉపసర్పంచ్ వాగే ఖాదర్ బాబు,కాంతారావు,సాయి చందు, శ్రీను, శ్రీకాంత్, పవన్ రెడ్డి, మురళి,కాము, సమ్మయ్య, సాయి కిరణ్, వెంకటేష్, సందీప్, నాగేష్ తదితర మిషన్ భగీరథ కార్మికులు పాల్గొన్నారు.



# రసవత్తరంగా సాగిన మండల స్థాయి ఆటల పోటీలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి ఆటల పోటీలు దుమ్ముగూడెం మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఆశ్రమ పాఠశాలలో, కేజీబీవీలోని 6 నుంచి 10వ తరగతుల విద్యార్థులకు ఏహెచ్ఎస్ కొత్తపల్లి నందు సోమవారం రసవత్తరంగా సాగాయి. విద్యార్థులను జూనియర్, సీనియర్ గ్రూపులుగా విభజించి కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, లాంగ్‌జంప్, షాట్‌ఫుట్, మొదలైన ఆటల పోటీలు నిర్వహించగా విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ చాటారు. కాగా మండల స్థాయిలో రాణించిన విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు మండల విద్యాశాఖాధికారి సున్నం సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ఎస్ కొత్తపల్లి హెచ్ఎం, పీ.నర్సింహారావు, ఎం.మోతీరు, సోమశేఖర్, సర్వేశ్వరరావు, పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు.






# భద్రాద్రి దేవస్థాన ఈవోను కలిసిన ఆటో యూనియన్ జేఏసీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు కార్యనిర్వహణాధికారిగా నూతనంగా బాధ్యతలు చేప ట్టిన కే.దామోదర్‌రావును భద్రాచలం ఆటో యూనియన్ జేఏసీ అధ్యక్షుడు మర్మం శంకర్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు, నాయకులు సోమవారం మర్యాదపూర్వంగా కలిశారు. ముందుగా పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మర్మం శంకర్ మాట్లాడుతూ ... దేవస్థాన కార్యనిర్వహణాధికారిగా కే.దామోదర్‌గా దేవస్థానం మరింత గుర్తింపు తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు సురేష్, భాష, ముత్యాలరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం

**-ఎంవీఐ సంగం వెంకట పుల్ల య్య**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వారి కార్యాలయం నందు మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోజు రోజుకి పర్యావరణం దెబ్బ తింటుందని, అడవులు తగ్గి పోయి, వన్య ప్రాణులు అంతరించి పోతున్నాయని, దీనికి కారణం మనిషి స్వార్థమే అన్నారు. గ్రీన్ భద్రాద్రి సంస్థ గత పద్నాలుగు సంవత్సరాలుగా నిరంతరం పెద్ద మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ నేడు భద్రాచలాన్ని పచ్చని హారంగా మార్చిన ఘనత గ్రీన్ భద్రాద్రికే సొంతం అని, భవిష్యత్తులో గ్రీన్ భద్రాద్రి మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని తన యొక్క సహాయ సహకారాలు గ్రీన్ భద్రాద్రికి ఎప్పుడూ ఉంటాయని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, కో.ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, గ్రీన్ భద్రాద్రి పాస్ట్ ప్రెసిడెంట్ జి.యస్.శంకర రావు, బోగాల శ్రీనివాసరెడ్డి, కామిశెట్టి కృష్ణార్జునరావు,మువ్వా దమయంతి, కుంచాల రాజారామ్, అడబాల వెంకటేశ్వరరావు, రాసమళ్ళ రాము, ఏ.రామిరెడ్డి, ప్రియాంక, సురేష్, భాస్కర్, మోటార్ వెహికల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని వినతి -ఏఎస్పీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో దుమ్మగూడెం మండలం తాసిల్దార్, ఎంపీడీవోలకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందె మల్లుదొర మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలు నోచుకోని విధంగా ఉన్నాయని, ఆదివాసులకి కానీ పట్టా పాస్ పుస్తకాలు గిరిజనునేతలకు మాత్రం చట్టాలకు విరుద్ధంగా జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కూరం బోర్రయ్య, కొరస రామచంద్రయ్య, కాక సురేష్, సందీప్, కొర్స రంగయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 8 – ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19, 20, 21, వ తేదీలలో హైదరాబాద్ లో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్పో 2025 పోస్టర్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కీసర సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వనచర్ల రామకృష్ణ తో పాటు ఫోటో గ్రాఫర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ, ఫోటోగ్రఫీ రంగం ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేగంగా అభివృద్ధి చెందుతోందని, యువత ఈ రంగంలో మంచి అవకాశాలను పొందగలరని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఐ టూల్స్ వలన ఫోటో గ్రఫీ రంగంలో కూడా మార్పులు వచ్చాయని దీనికి అనుగుణంగా ఫోటో గ్రాఫర్ లు మెలుకువలు నేర్చుకోవాలని తెలిపారు. భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా లో ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ నుంచి డ్రోన్ టెక్నలిజీ పై నేర్చుకోవాలని ఎవరికైనా ఉత్సాహం ఉంటే ప్రభుత్వం తరపున ట్రైనింగ్ ఇప్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అదే విధంగా ఫోటో గ్రాఫర్ లకు అవసరమైన వర్కషాప్ లు నిర్వహించాలను కుంటే ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల అధ్యక్షులు జిల్లపెల్లి నాగరాజు, కొత్తగూడెం ప్రధాన కార్యదర్శి తెలంగాణ శంకర్, కోశాధికారి గాయత్రి ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ వలీ, నామా నరేష్, హరి నారాయణ , రవికుమార్, కార్తీక్, స్థానిక ఫోటో గ్రాఫర్ లు పాల్గొన్నారు.

# కార్మికుల ఆరోగ్యం కోసం సంస్థ ప్రత్యేక కృషి

- ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా...
- సింగరేణి సేవ సమితి తరఫున ప్రత్యేక యోగ శిక్షణ కార్యక్రమం
- ప్రారంభించిన కొత్తగూడెం ఏరియా జిఎం షాలేంరాజు



**రుద్రంపూర్, సెప్టెంబర్ 8 – ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా, సింగరేణి సేవ సమితి తరఫున ప్రత్యేక యోగ శిక్షణ కార్యక్రమమును ప్రారంభించినట్లు కొత్తగూడెం ఏరియా జిఎం షాలేంరాజు అన్నారు. సోమవారం రుద్రంపూర్ లోని ప్రగతి వనంలో యోగ శిక్షణ కార్యక్రమాన్నికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి లు అతిథులుగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. జిఎం మాట్లాడుతూ.... రుద్రంపూర్ లోని ప్రగతి వనం నందు యోగ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యోగా లాన్ వద్ద అనుభవజ్ఞులైన యోగ శిక్షకురాలు శ్రీమతి మాధురి గారిచే ఈ శిక్షణను తరగతులను ప్రారంభిస్తున్నామని ఈ శిక్షణ తరగతులు ప్రతిరోజు ఉదయం యోగా లాన్ ప్రగతి వనం నందు జరుగుతాయని కావున అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని అన్నారు. యోగ శిక్షణ నిర్వహణ యొక్క ముఖ్య ఉద్దేశం ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సు మరియు శారీరక మానసిక ప్రశాంతతకు, ధృఢతమును పెంపొందించడాన్ని తోడ్పడుతుందని, సంస్థ ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందిస్తూ, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు, ఉద్యోగులందరూ యోగ ప్రాముఖ్యత తెలుసుకొని వారి యొక్క రోజువారి కార్యక్రమాలలో కొంత సమయమును యోగాకు కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఉద్యోగులకు తెలియజేశారు. "యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాక, మానసిక స్థిరత్వాన్ని కలిగించే సాధనం. ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందించి, పనితీరును మెరుగుపరుస్తుంది" అని అన్నారు."ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రతి ఒక్కరి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల శారీరక, మానసిక శ్రేయస్సు కోసం యోగ శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నాయి" అన్నారు. ఈ యోగా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగపరుచుకోవాలని వారి ఆరోగ్యాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు.

# పంచాయతీ సమస్యలపై డీపీవోకు వినతి

**రుద్రంపూర్, సెప్టెంబర్ 8 – ప్రభాతవార్త:**

గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ సమస్యలపై జిల్లా పంచాయతీ అధికారికి, కొత్తగూడెం డివిజన్ అధికారికి సోమవారం కలెక్టర్ ఆఫీసులో కంప్లైంట్ ఇవ్వడం జరిగినది. పంచాయతీలో చెత్త సేకరించే రోజు వారి ట్రాక్టర్ రాకపోవడం , విపరీతముగా పందులు తిరగడము, కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడాలని వర్షాకాలం అంటూ వ్యాధులు వ్యాపించకుండా బ్లీచింగ్, దోమల మందు కొట్టియాలని తెలియజేయడం జరిగినది.



# రాంపురం గ్రామంలో హెల్త్‌క్యాంపు

**రుద్రంపూర్, సెప్టెంబర్ 8 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియాలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా రాంపురం గ్రామంలో సోమవారం ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. సింగరేణి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా రాంపురం గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి, ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన సదస్సు ను కల్పించి, వివిద ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ డి. లలిత, స్టాఫ్ నర్స్ రెహానా తమ సిబ్బందితో మెడికల్ కాంప్ కు హాజరుయిన 50 మందికి సంభంధించిన ఆరోగ్య సమస్యలను తెలుసుకొని నిర్ధారణ పరీక్షలు చేసి వ్యాధులనుండి ఎలా కాపాడుకోవాలో,



పాటించవలసిన పద్దతులు, సూచనలు, సలహాలు తెలియజేసి వారికి మందులను అందిచారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి.ఖలీల్ అహ్మద్, ఫిట్ సెక్రటరీ ఏఐటియూసి యూనియన్ ఎం.ఆర్.కే.ప్రసాద్, ఫిట్ సెక్రటరీ ఐఎన్‌టియూసి యూనియన్ గోపు కుమార్, రాంపురం గ్రామ సెక్రెటరీ డి. లలిత, గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

# నేడు సీపీఐ అగ్రనేత సురవరం సంస్మరణ సభ

- హాజరుకానున్న వామపక్ష, ప్రజాతంత్ర రాష్ట్ర, జిల్లా నేతలు

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 8 – ప్రభాతవార్త:**

సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు, దివంగత సిపిఐ అగ్రనేత సురవరం సుధాకర్ రెడ్డి జిల్లా స్థాయి సంస్మరణ సభ మంగళవారం కొత్తగూడెం క్లబ్బులో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. సంస్మరణ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని వామపక్ష, ప్రజాతంత్ర రాష్ట్ర, జిల్లా నాయకులను, ప్రజాప్రతినిధులను సంస్మరణ సభకు ఆహ్వానించామని తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే సభకు జిల్లాలోని పార్టీ, ప్రజా సంఘాల నీయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలని సాబీర్ కోరారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# సెక్యూరిటీ సిబ్బందికి మొదలైన ఫస్ట్‌ఎయిడ్, ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులు



**కొత్తగూడెం, సెప్టెంబర్ 8 – ప్రభాతవార్త:**

వారం రోజులపాటు జరుగనున్న యస్ పిసి సెక్యూరిటీ సిబ్బంది 36 వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ అండ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. స్థానిక కార్పోరేట్ యస్ పి.సి. ట్రైనింగ్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జీఎం సెక్యూరిటీ సి.హెచ్. లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ... ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్ పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని తెలిపారు. అన్ని గనులు, డిపార్టుమెంట్ల వద్ద సెక్యూరిటీ సిబ్బంది ఉంటారని, ఎవరైనా ఉద్యోగులు ప్రమాదానికి గురైనపుడు కాని, ఆకస్మిక వ్యాధులకు గురైనపుడు కాని, అతన్ని ఆసుపత్రికి తరలించేలోపు అతనికి ప్రథమ చికిత్సను అందించి అతని ప్రాణాలు కాపాడవచ్చునని, ఎక్కడైనా అగ్ని ప్రమాదము సంభవించినపుడు ఇక్కడ నేర్చుకున్న శిక్షణ ద్వారా దాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొని, వాటిని ఆర్పివేయాలని, ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాల ద్వారా సేవ చేస్తూ, మరియు యస్ పిసి విభాగము ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా విధులు నిర్వర్తించాలని, సమాజములో ఎవరికైనా ప్రథమ చికిత్స అవసరమైనపుడు వారికి కూడా సేవలనందించి సమాజములో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. సెక్యూరిటీ సిబ్బంది అందరూ ప్రతి రోజు శారీరక వ్యాయామం చేస్తూ, మంచి ఆహారపు అలవాట్లు కలిగి, దుర్వ్యసనాలకు దూరంగా ఉంటూ అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని కోరారు. శిక్షణా కాలంలో నేర్చుకున్న దాని ద్వారా మన నడవడిక, విధులు నిర్వర్తించు విధానంలో మంచి మార్పు కనబడినపుడే ఆ శిక్షణ సఫలీకృతమవుతుందని కావున, ఈ శిక్షణ ద్వారా మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు పరిరక్షించాలని, సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అంతా పాటు పడాలని పేర్కొన్నారు.

ట్రైనింగ్ అధికారియం.డి జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ... వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే బోధించడం జరుగుతుంది అని, ఇందుకోసం మెయిల్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్ సిబ్బంది మరియు తెలంగాణ ప్రభుత్వ అగ్ని మాపక కేంద్ర సిబ్బంది సేవలను వినియోగించుకోవడం జరుగుతుందని, మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త సిలబస్ చేర్చి బోధించడం జరుగుతుందని తెలిపారు. ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్ డి. నారాయణ రెడ్డి వందనసమర్పణ చేశారు. ఈ కార్యక్రమములో కార్పోరేట్ జమేదార్లు, ఇన్ స్ట్రక్టర్లు, ట్రైనింగ్ సిబ్బంది, అన్ని ఏరియాల సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రముఖ పూజారి ఆనందకుమారాచార్యులుకు ఘన సన్మానం

### - పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణ పరిధిలోని బొల్లోరిగూడెంకు చెందిన ప్రముఖ పూజారి సింహాద్రి కందాల ఆనందకుమారాచార్యులు పౌరోహిత్యం చేపట్టి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా పాత పాల్వంచ గడియకట్ట యూత్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. గడియకట్టలో జరిగిన కార్యక్రమంలో ఆనందకుమారాచార్యులుతో పాటు ఆయన సతీమణిలను గజమాల, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... అయ్యవారి హస్తవాసి మంచిదని, ఆయన పూజలు చేస్తే ఆ కుటుంబానికి శుభం జరుగుతుందన్నారు.నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేసిన



నిర్వహకులను, యువకులను అభినందించిన కొత్వా ల గత 10 రోజులుగా గడియకట్ట యూత్ ఆధ్వర్యంలో జరిగిన నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా చేపట్టిన యూత్ సభ్యులను కొత్వాల అభినందించారు. వారిని కొత్వాల శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు ముత్యాల కోటేశ్వరరావు, బొందిలి శేషగిరి, పాశం నాసరయ్య, బర్ల పాపారావు, గుగులోత్ మంగ్యా, బట్టా లింగయ్య, అగ్నిమండల భాస్కర్, కిలారి సుజాత, ఆవుల వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవలు మరువలేనివి...

### - ఆశ వర్కర్, ఏఎన్ఎంలకు సన్మానం

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని గుడిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా ఆశ వర్కర్ సర్వీస్లు అందిస్తున్న సోయం జయమ్మ ఉత్తమ సేవా ఆశ అవార్డు అందుకున్న సందర్భంగా అలాగే అలాగే ఇదే ఆసుపత్రిలో పనిచేస్తున్న స్టాఫ్ ఇంచార్జ్ ఏఎన్ఎం నాగమణి లను ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు.




అంకితభావంతో వైద్య సేవల కృషికి ఉత్తమ ఆశ అవార్డు రావడం పట్ల వైద్య సిబ్బంది సభ్యులు అందరికి కూడా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ బి. హరీష్ ఆదివాసి రాష్ట్ర నాయకులు సోయం ..సత్యనారాయణ, కోరేం రమేష్ నాగమణి,సంధ్య, సోడే మధు, వంశీ, సందీప్, గణేష్, రాధా, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలు మారే ప్రసక్తే లేదు

### - తుదిశ్వాస వరకు బీఆర్ఎస్‌లోనే..
### - తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు
### - మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:

నా తుది శ్వాస ఉన్నంతవరకు బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని, ఎవరేమీ అనుకున్నా నేను మాత్రం పార్టీలు మారే ప్రసక్తే లేదని .. అధికారంలో ఉన్నా లేకపోయినా కార్యకర్తలు నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాజీ మంత్రి వనమ వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. పాల్వంచలోని తన నివాసంలో బీఆర్ఎస్ నేత వనమా వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ... తన రాజకీయ జీవితం అంతా బీఆర్ఎస్ లో సాగుతుందని స్పష్టం చేశారు. మా నాయకులు కేసీఆర్, కేటీఆర్ ఇద్దరు తనకు ఆదర్శంఅని, తాను బీజేపీలో చేరతానని కొందరు చేస్తున్న



దుష్ప్రచారాలు, నా మీద బురదజల్లే ప్రయత్నాలు పూర్తిగా అసత్యం అని కొట్టిపారేశారు. అలాంటి మాటలకు ఏమాత్రం విలువ లేదని, తనను, తన కుటుంబాన్ని కించపరిచే ఉద్దేశంతోనే ఆవిధమైన ప్రచారాలు చేస్తున్నారు" అని అన్నారు. తనకు ఎల్లప్పుడూ కేసీఆర్ గౌరవం ఇస్తారని పేర్కొంటూ, తాము కేసీఆర్ తోనే ఉంటామని, నేను నా శ్వాస ఉన్నంతవరకు బీఆర్ఎస్ లోనే కొనసాగుతానని తేల్చిచెప్పారు. పార్టీకి, నాయకత్వానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని వనమా వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు.

## ఘనంగా టిఎల్ఎం మేళా

ఆళ్లపల్లి 08 సెప్టెంబర్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలో మండల పరిషత్ పాఠశాలలో ఎంఈఓ శాంతారావు అధ్యక్షతన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సోమవారం ఘనంగా టిఎల్ఎం మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శాంతారావు మాట్లాడుతూ మండలంలో ఉన్న పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు టిఎల్ఎం మేళా ఏర్పాటులో భాగంగా వినూతమైనటువంటి బోధన పరికరాలను తయారు చేసినటువంటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రథమ స్థానంలో బోడయికుంట ఎంపీపీ ఎస్ పాఠశాల ద్వితీయ స్థానంలో ఎంపీ యుపిఎస్ పాతూరు పాఠశాల తృతీయ స్థానం ఆళ్లపల్లి నాలుగు వలసల ఐదు మర్కోడు ఆరు లోద్దిగూడెం పాఠశాలలో బోధన పరికరాలు తయారు చేయడంలో మండల స్థాయిలో గెలుపొందిన ఈ ఆరు పాఠశాలలు ఈ ఒక మండల స్థాయి కాకుండా జిల్లా స్థాయిలో జరిగేటటువంటి టిఎల్ఎం మేళాకు హాజరుకానున్నారని వారన్నారు. ఈ టిఎల్ఎం మేళాలో బోధన పరికరాలను పరిశీలించడానికి న్యాయ నిర్ణేతలుగా పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు ఎల్ రామదాస్ ఏ రామకృష్ణ ఎం శ్రీనివాస్ ఏర్పాటు చేయడం జరిగిందని గెలుపొందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు



తెలియజేశారు. జిల్లా స్థాయిలో కూడా మంచి విజయం సాధించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మర్కోడు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మండల నాయకులు వీరన్న బొజ్జ సురేష్ పాల్గొన్నారు.

## యూరియా కొనుగోలుకు అదనపు కౌంటర్ ఏర్పాటు..

### - వ్యవసాయ అధికారిణి జి.అనూష

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 08(ప్రభాతవార్త): అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో యూరియా పంపిణీకై రైతుల కోసం అదనపు కౌంటర్లు సోమవారం ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవసాయ అధికారులు తెలియజేశారు. క్లస్టర్ పరిధిలోని అబ్బుగూడెం, మద్రిగూడెం, అన్నపురెడ్డిపల్లి, తొట్టిపంపు



(అన్నదైవం), పెంట్లం రెవెన్యూ గ్రామాల్లోని రైతులు.యూరియా కొనుగోలుకు రైతు వేదికలో ఏర్పాటు చేసిన కౌంటర్ సౌకర్యంను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.యూరియా పంపిణీ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారిణి జి అనూష, వ్యవసాయ విస్తరణాధికారి ప్రశాంత్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సిబ్బంది పద్దం హరీష్, రైతులు తదితరులు ఉన్నారు.




## ఆదిదేవుడు గణేశుడు ఆశీస్సులు మనందరికీ కావాలి

### - రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త: ఆదిదేవుడు వినాయకుని ఆశీస్సులు సర్వజనులకు కావాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గణేష్ నవరాత్రి మహోత్సవాల ముగింపు వినాయక నిమజ్జనం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ రాంనగర్‌లోని కాపు సంఘం ఆధ్వర్యంలో సుమారు 5 వేల మంది భక్తులకు అన్న సంతర్పణ చేశారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... గణేశున్ని నిత్యం పూజిస్తే సర్వ విఘ్నలు తొలగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు, వెంకటేశ్వరరావు, ఉత్సవాల నిర్వాహకులు నాయుడు, మల్లేశ్వరరావు, ముగిది శ్రీనివాసరావు, చెరుకూరి పార్వతి, కృష్ణ, పెంటయ్య, సాయిరాం, బోస్‌బాబు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## వాగులో కొట్టుకుపోయిన వ్యక్తి మృతి

పాల్వంచ క్రైం, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు వాగులో కొట్టుకుపోయిన వ్యక్తి విగతజీవిగా బయటపడిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పాత పాల్వంచకు చెందిన యాటా సురేష్ (35) అనే వ్యక్తి డ్రైవర్గా పనిచేస్తున్నాడు. ఆదివారం బియ్యం తీసుకువస్తానని చెప్పి బంగారుజాలలో ఉన్న అత్తగారింటికి వెళ్లాడు. అక్కడి నుంచి వచ్చిన వ్యక్తి రాత్రి అయినా కానీ ఇంటికి రాకపోవడంతో భార్య దుర్గాభవాని కంగారుగా తన తల్లికి ఫోన్ చేసి అడిగింది. మృతుడు ఎప్పుడో బయల్దేరాడని చెప్పడంతో ఖచ్చితంగా ఇంటికి వచ్చేస్తాడని కుటుంబ సభ్యులు భావించారు. సోమవారం ఉదయం వరకు ఇంటికి రాకపోవడంతో భయంతో వెతికారు. మృతుడు గుడిపాడు వద్ద మొర్రేడువాగు దాటుతుండగా చూసిన వారు చెప్పడంతో వాగు వెంబడి వెతుకుచూ వెళ్ళగా శ్రీనివాస కాలనీ, ముర్రేడు వాగు బ్రిడ్జ్ వద్ద నీళ్లలో తేలుతూ కనిపించాడు, మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పాల్వంచ పట్టణ ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

## పట్టుబడిన 06 వాహనాలకు ఈ నెల 10న వేలంపాట

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త: పాల్వంచలో వివిధ కేసులలో పట్టుబడిన 06 వాహనాలను ఈ నెల పదవ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు పాల్వంచ ఎక్సైజ్ స్టేషన్‌లో వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. వేలం వేసే వాహనాలు బజాజ్ ఆటో, హీరో హోండా ప్యాషన్ ప్రో, హోండా షైన్ సిబి 125, హీరో స్ప్లెండర్ ప్లస్,కెటిఎమ్ బైక్, హెచ్ఎఫ్ డీలక్స్, రోడ్డు వర్తి కండిషన్ లో ఉన్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గలవారు నిర్ణీత 25 శాతం ఈఎండి ధరావతు డబ్బులు డిపాజిట్ చేసి రసీదు తీసుకోవాలని, బహిరంగ వేలం సెప్టెంబర్ 10న ఉదయం 11 గంటలకు జరుగుతుందని, మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళల్లో మధ్య నిషేధ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సంప్రదించాలని డిప్యూటీ కమీషనర్ పేర్కొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి సమక్షంలో భారీ చేరికలు

**- కాంగ్రెస్‌లో చేరిన 70 కుటుంబాలు**

**- బీఆర్ఎస్ పార్టీకి షాక్ మీద షాక్**

**- క్షేత్రస్థాయిలో బలోపేతం అవుతున్న కాంగ్రెస్**



**బోనకల్, ప్రభాతవార్త :**

మధిర నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో ఎదురులేని శక్తిగా కాంగ్రెస్ మారుతోంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో జరుగుతున్న నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ లో చేరుతున్నారు. తాజాగా సోమవారం నాడు గాంధీ భవన్ లో ఉప ముఖ్యమంత్రి సమక్షంలో టీఆర్ఎస్ కు చెందిన 70 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరాయి. వీరందరికీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో జరగుతున్న అభివృద్ధి, సామాన్యులకు సైతం అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరుతున్నట్లు వారు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలు, రైతులకు రుణమాఫీ, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరావు, ఆత్మా కమిటీ ఛైర్మన్ కర్నాటి రామ కోటేశ్వర రావు, బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, పైడిపల్లి కిషోర్, నూతి సత్యనారాయణ, వడ్డే నారాయణ రావు, వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతగల కమ్యునిస్టు బక్కిరెడ్డి

**- దండి సురేష్**

**చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 8:**

పార్టీ ఇచ్చిన పిలుపు తూచా తప్పకుండా అమలు చేసే అవులూరి బక్కిరెడ్డి నిబ్బద్ధత గల కమ్యునిస్టు అని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పేర్కొన్నారు . కోమట్లగూడెం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు అవులూరి బక్కిరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా బక్కిరెడ్డి స్మారక స్థూపంకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ కోమట్లగూడెం అభివృద్ధిలో బక్కిరెడ్డి పాత్ర ఎనలేనిదన్నారు. నిత్యం ప్రజాసమస్యలే ఎజెండాగా పనిచేసేవాడన్నారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే వారిని వెంటబెట్టుకుని నాయకుల వద్దకు తీసుకువచ్చి వారి సమస్యలు పరిష్కరించేవాడన్నారు. బ్రతికినంతకాలం ఎర్రజెండా ని ఎత్తుకొని పార్టీ అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేశాడన్నారు. ఈ ప్రాంతంలో కమునిస్టు ఉద్యమం బలపడటానికి బక్కిరెడ్డి పాత్ర ఎనలేనిదన్నారు. మాజీ సర్పంచ్ వేమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుగ్గా తీసుకెళ్ళేవాడన్నారు. పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా, మండలకార్యవర్గ సభ్యులుగా పార్టీ ఎదుగుదలకు చేసిన కృషి మరువలేనిదన్నారు. బక్కిరెడ్డి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శులు అబ్బూరి మహేష్, మార్గం శ్రీను,



రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దొబ్బల వెంగళరావు, పదిమల వెంకటనర్సయ్య, జిల్లా సమితి సభ్యులు రాసాల మోహన్ రావు, వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి సింగారపు సత్యనారాయణ, మండల అధ్యక్షుడు వేముల జానకిరాములు, నాగిలిగొండ, కోమట్లగూడెం, నేరడ శాఖ కార్యదర్శులు చాట్ల రమేష్, రామిరెడ్డి, షేక్ దస్తగిరి నాయకులు వేమిరెడ్డి సీతారామిరెడ్డి, కృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం కోసం సీపీఎం పాదయాత్ర

**- ముదిగొండ నుండి వెంకటగిరి క్రాస్ రోడ్డు దాకా**

**- తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం డిమాండ్**

**- స్థానికంగా ఉండే కార్పొరేషన్ చైర్మన్ కూడా సమస్యను పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్న ముదిగొండ బిఆర్ఎస్ నేతలు**




**ప్రభాతవార్త, సెప్టెంబర్ 8 ముదిగొండ :**

ముదిగొండ – వెంకటగిరి క్రాస్ రోడ్ దారుణ స్థితిపై నిరసనగా సీపీఎం శ్రేణులు పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమాన్ని జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రారంభించగా, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం అధ్యక్షత వహించారు. నగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా రోడ్డు పరిస్థితి అధ్వానంగా ఉండటం విచారకరం. వర్షాలతో గుంటలు ఏర్పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వం, అధికారులు స్పందించడం లేదు" అని విమర్శించారు. ముగింపు సభలో రాష్ట్ర నాయకుడు బండి రమేష్ మాట్లాడుతూ "ప్రజాసమస్యలపై ప్రజలు పోరాడితేనే పరిష్కారం సాధ్యం. అన్నదాతల సమస్యలు పరిష్కరించడానికి సీపీఎం ఎల్లప్పుడూ ముందుంటుంది" అని తెలిపారు. ఇళ్లు, యూరియా పంపిణీలో అన్యాయం జరుగుతోందని విమర్శించారు. ఈ పాదయాత్రకు బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్, జిల్లా నాయకులు బంక మల్లయ్య మాట్లాడుతూ "మండలానికి చెందిన కార్పొరేషన్ చైర్మన్ ఉండి కూడా సమస్యపై స్పందించకపోవడం శోచనీయము" అని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం మదిరా డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు, జిల్లా నాయకులు బండి పద్మ, రూరల్ మండల కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, నాయకులు టీ.యస్. కృష్ణమూర్తి, వేణుబాబు, భద్రయ్య, మండల దామోదర్, బట్టు రాజు, ఇరుకల నాగేశ్వరరావు, మండలరపు పండ్లపల్లి వెంకయ్య, కొలేటి అరణ ఉపేందర్, సామినేని రామయ్య, పరాన్ దశగిరి, కట్టకూరి ఉపేందర్, యలగల నాగార్జున, సూరేష్, ఇరుకల వెంకటేశ్వరరావు, కట్టపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూళ్లలోనే మెరుగైన విద్య

**- ఉపాధ్యాయులను సన్మానించిన పూర్వ విద్యార్థి సంఘం**




**మధిర సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతులతో పాటు ప్రతిభాపాటవాళ్ళతో కూడిన విద్యను అందిస్తున్నదని ఎంఈఓ వై ప్రభాకర్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం ను పురస్కరించుకొని పట్టణంలోని టీవీఎం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను పదవ తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థులను పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన విద్య బోధనలను అందిస్తున్నదని నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యను బోధించడం ద్వారా ప్రతి ఏడాది పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలను ప్రభుత్వ పాఠశాలలు దక్కించుకుంటున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధించే ఉపాధ్యాయులు ఉన్నత విద్య ను అభ్యసించడంతోపాటు ప్రతిభ పాటలను కలిగి ఉంటున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఆయన కోరారు. ఉత్తమ ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయులకు, అన్ని విషయాలలో ఏ కొరతా లేకుండా అండగా వుంటున్న పూర్వ విద్యార్థి సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. 8, 9 తరగతుల విద్యార్థులు, తమ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షులు పుటంబాక శ్రీ కృష్ణ ప్రసాద్ మాధవరపు నాగేశ్వరరావు ఎడవల్లి నాగభూషణం బాబుల మక్కెన నాగేశ్వరరావు తో పాటు పలువురు ఉపాధ్యాయులను శాలువాలతో విద్యార్థులను డిక్షనరీలను అందజేసి అభినందించారు.




## నేడు ఎర్రుపాలెంలో డిప్యూటీ సీఎం పర్యటన

**- రూ.4 కోట్ల ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో అభివృద్ధి పనులకు భూమి పూజలు**



**మధిర సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంగళవారం ఎరుపాలెం మండల పరిధిలో పర్యటించనున్నారు. రూ.4 కోట్ల ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో గ్రామాలలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన భూమి పూజలు చేయనున్నారు. హైదరాబాద్ ప్రజా భవన్ నుండి నేరుగా ఎర్రుపాలెం మండలానికి చేరుకోనున్న ఆయన ఎర్రుపాలెం శీది కాలనీ లో రూ.45 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం పెద్ద గోపవరం గ్రామంలో రూ. 85 లక్షలతో సిసి రోడ్లకు, రూ.12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రం భవనానికి భూమి పూజ చేస్తారు. అక్కడినుండి బయలుదేరి బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో రూ. 40 లక్షల అంచనా తో చేపట్టనున్న ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్ల పనులకు భూమి పూజ చేస్తారు. బనిగండ్లపాడు గ్రామంలో రూ. 1.75 కోట్ల తో అయ్యవారిగూడెం గ్రామంలో రూ.55 లక్షల నిధులతో చేపట్టనున్న పనులను ప్రారంభిస్తారు. భీమవరం గ్రామంలో రూ.12 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్నికి భూమి పూజ చేస్తారు. కార్యక్రమాల అనంతరం మధిర క్యాంపు కార్యాలయానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేరుకొని అధికారులతో సమావేశం కానున్నారు. మధిర పట్టణంలో మండలంలో నియోజకవర్గ పరిధిలోని మండలాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆయన అధికారులతో చర్చించే అవకాశం ఉన్నట్లు దీనిలో భాగంగానే ఇందిరా డైరీ ఇందిరమ్మ గృహాల కు సంబంధించి పురోగతిపై సమీక్ష నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఆ తర్వాత నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులతో సమావేశం కానున్నట్లు సమాచారం.

## యూరియా సరిహద్దు గ్రామాలకు తరలిస్తే కఠిన చర్యలు

**– రైతులకు యూరియా అందించే చర్యలు పర్యవేక్షించిన ఎస్సై**



**మధిర సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అందజేస్తున్న యూరియా అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి పేర్కొన్నారు. సోమవారం మధిర మండల పరిధిలోని దెందుకూరు సొసైటీ లో రైతులకు యూరియా బస్తాల పంపిణీ విషయమై ఆమె సీఈఓ ఇతర సిబ్బందితో సమావేశం అయ్యారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియా కేంద్ర ప్రభుత్వం నుండి విడుదలవుతున్న క్రమంలో ప్రతి గ్రామానికి అవసరమైన మేరకు సరఫరా చేసే చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. నిబంధనల మేరకు రైతాంగానికి అందాల్సిన యూరియా కొంతమంది తమకు అవసరం లేకున్నా సరిహద్దు ప్రాంతాలలోని ఆంధ్ర గ్రామాలకు చెందిన రైతులకు విక్రయించే చర్యలు చేపడుతున్నట్లు అందిన సమాచారం మేరకు ముందస్తు తనిఖీలతో పాటు రైతాంగాన్ని సొసైటీ యంత్రాంగ తో సమాలోచనలు చేసి పకడ్బందీగా యూరియా పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. అదనంగా యూరియా పంపిణీ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం కోసం చర్యలు చేపట్టిందని వ్యవసాయ శాఖ యంత్రాంగం సొసైటీలు రైతులకు పారదర్శకంగా అవసరమైన యూరియా అందేలా చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. సొసైటీ సి ఈ ఓ నెలకుదుటి వెంకటేశ్వరరావు తో మాట్లాడుతూ రైతు యొక్క ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని యూరియా కట్టలు పంపిణీ చేయవలసిందిగా వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- జానంపేటలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న పాయం
- బైక్ ర్యాలీతో పాయంకి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ క్యాడర్
- అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు







**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8:**

మండల పరిధిలోని జానంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. గ్రామ పార్టీ కార్యాలయం ప్రారంభించడానికి విచ్చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జానంపేట గ్రామ శివారు అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక ప్రత్యేక పూజలు నిర్వహించగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీతో ఎమ్మెల్యే పాయం కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ దేశంలో మరే రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ, అభివృద్ధి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేస్తుందని అన్నారు. నియోజకవర్గానికి కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు.

## - ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికే పెద్దపీట

బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని ఎమ్మెల్యే అన్నారు. రేషన్ కార్డులుతో పాటు పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, రైతు బీమా, రైతు భరోసా కింద పంట పండించే రైతుకు ఎకరాకు 12000 రూపాయల సహాయం అందించడం జరుగుతుందని, అదేవిధంగా సన్నధాన్యం పండించిన రైతుకు 500 రూపాయల బోనస్ ను అదనంగా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. ఏ రాష్ట్రంలో రైతుకు అందించని సహకారం తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 500 రూపాయలు సబ్సిడీతో వంట గ్యాస్ అందించడం జరుగుతుందన్నారు, మారుమూల గ్రామాలకు సైతం బీటీ రోడ్లు సిసి రోడ్లు మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుదారులకు చదువుకునే విద్యార్థులకు సన్న బియ్యం అందించి వారి ఆరోగ్యంపై ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుంది అన్నారు, ఐదు లక్షల రూపాయలు బీమా ఉండే రాజీవ్ ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు.

## - నాడు... నేడు... కెసిఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం

అధికారంలో ఉన్న నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పుడు ఇప్పుడు ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యారని, ప్రాజెక్టుల పేరుతో సంక్షేమ పథకాల పేరుతో కల్వకుంట్ల కుటుంబం కోట్ల రూపాయల ప్రజాధనాన్ని అక్రమంగా దోచుకుని నేడు పంపకాలలో పేచీతో కుటుంబ సభ్యులు రోడ్డుకి ఎక్కారని విమర్శించారు. ఫామ్ హౌస్ సాక్షిగా అమ్ముడుపోయేందుకు సిద్ధమైన వారికి నియోజకవర్గ ప్రజలు సరైన బుద్ధి చెప్పారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేయని అభివృద్ధి, అధికారంలో లేని ఇప్పుడు ఎలా చేస్తారని బిఆర్ఎస్ నాయకులను ఆయన విమర్శించారు. ప్రతి సంక్షేమ పథకం తమ పార్టీ వారికి ఇవ్వాలని, అది కూడా లంచాలు తీసుకొని నాయకులే ఇవ్వటం జరిగిందని అన్నారు. స్థానిక ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తప్పు టిఆర్ఎస్ పార్టీ జెండా భవిష్యత్తులో కనిపించే పరిస్థితి ఉండదన్నారు. ఇప్పటికే కలవకుంట్ల కుటుంబంలో అనేక చీలికలు వచ్చి ఆ పార్టీలోనే జరిగిన కుంభకోణాలను ప్రజలకు చెబుతున్నారని, ఇలాంటి నేపథ్యంలో వారిని, ఆ పార్టీ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

## - 80 లక్షల విలువ గల బీటీ రోడ్డు పనులు ప్రారంభం

అమరారం నుంచి కిష్టాపురం గ్రామానికి నూతనంగా మంజూరైన 80 లక్షల రూపాయల బిటి రోడ్డు పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఏజెన్సీ ప్రాంతాల రోడ్ల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నారు. మారుమూల ప్రాంతాల్లోని అన్ని గ్రామాలకు రహదారుల సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ హరీష్, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, కస్తూరి లింగయ్య గుట్టయ్య కృష్ణ, సమ్మయ్య, వరిమి వెంకటేశ్వరరావు, కోర్స ఆనంద్, పొనుగోటి చందర్ రావు, రాజేష్, రాము, రవి, తోలెం అర్జున్, సునీల్, నవ్వాతి శ్రీను, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, స్థానిక మండల అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ఖరారుకు రాజకీయ పార్టీలతో కలెక్టర్ సమీక్ష

- జిల్లా వ్యాప్తంగా 471 పంచాయతీలు, 6,69,048 మంది ఓటర్లు
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 8 – ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వారు జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం రెండవ సాధారణ ఎన్నికలు( ఎంపీటీసీ/ జెడ్పిటిసి 2025) నిర్వహణలో భాగంగా, మండల ప్రజా పరిషత్ మరియు జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారాల కోసం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం తయారుచేసిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా మరియు పోలింగ్ స్టేషన్లో జాబితాను రాజకీయ పార్టీ నాయకులకు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 471 పంచాయతీలలో మొత్తం 6,69,048 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 3,25,045, మహిళలు 3,43,979 మంది కాగా 24 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. 4168 వార్డులకు గాను 4242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఓటు హక్కు కల్పించేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు చేసుకోవడం కోసం ఇప్పుడే దరఖాస్తు చేసుకోవాలని, నోటిఫికేషన్ వెలువడిన తర్వాత కొత్త పేర్లు చేర్పులు ఉండబోవు అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి ఓట్లు బదిలీ చేయడం సాధ్యం కాదని తెలిపారు. ఇప్పటివరకు గుర్తించిన పోలింగ్ కేంద్రాలు యధాతథంగా కొనసాగుతాయని, వాటిలో ఎటువంటి మార్పులు ఉండబోవని ఆయన అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, డిప్యూటీ జెడ్పి సీఈఓ చంద్రశేఖర్ , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ బాల ప్రసాద్, భారతీయ రాష్ట్ర సమితి అనుదీప్, సిపిఐ ఎస్ శ్రీనివాస్, సిపిఎం ఏ సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ , నోముల రమేష్, ఆమ్ ఆద్మీ పార్టీ రాంబాబు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి శాస్త్రవేత్తలు అవసరం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కరకగూడెం, ప్రభాతవార్త:**



దేశ అభివృద్ధికి ప్రజల భవిష్యత్ పురోగతికి శాస్త్రవేత్తలు అవసరం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. సోమవారం కరకగూడెం జవహర్ నవోదయ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల సమగ్ర పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ , మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలను ఆయన పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి జీవిత లక్ష్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అవ్వాలని తమ అభిలాషను తెలియజేయగా, కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగత లక్ష్యసాధనతో పాటు దేశాభివృద్ధికి తోడ్పడే దిశగా చదువుకోవడం, పరిశోధనలు చేయడం అత్యంత ముఖ్యమని సూచించారు. సమాజంలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపే ఆవిష్కరణలు, పరిశోధనలు చేయగలిగే శాస్త్రవేత్తలు దేశానికి ఎంతో అవసరమని, విద్యార్థులు ఆ దిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. తరువాత కలెక్టర్ డైనింగ్ హాల్ పరిశీలించి అక్కడ దోమలు, ఈగలు లోపలికి ప్రవేశించకుండా మెష్ ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అలాగే కూరగాయలు, పెరుగు తదితర పదార్థాలు నిల్వ చేసుకోవడానికి ఫ్రిజ్ ఏర్పాటు చేయాలన్న సిబ్బంది అభ్యర్థనపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యకరమైన, పౌష్టికాహారం తీసుకుంటూ చదువు కొనసాగించేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. నవోదయ విద్యాలయాలు దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన బ్రాండ్‌గా గుర్తింపు పొందాయని, ఆ ప్రతిష్టను నిలబెట్టే విధంగా అధికారులు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందించాల్సిందిగా ఆయన సూచించారు. అదేవిధంగా విద్యార్థుల మానసిక, శారీరక అభివృద్ధికి అవసరమైన క్రీడా సామాగ్రి, లైబ్రరీ పుస్తకాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ పాఠశాల సిబ్బందితో సమావేశమై విద్యార్థులకు అందజేస్తున్న సదుపాయాలు, ఉన్న సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యున్నతికి పాఠశాల అభివృద్ధి కోసం చేపట్టవలసిన పనులను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ ,మండల విద్యాశాఖ అధికారి, ఎమ్మార్వో ,స్థానిక సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

పట్టణంలోని మదర్ తెరిసా డిగ్రీ కాలేజీ నందు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య మాత్రమే, మరియు ప్రతికూల పరిస్థితులకు అనుకూలంగా మార్చుకొని ఉన్నత విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్య, వినయం, విధేయతలు, విద్యార్థి జీవితంలో అతి ముఖ్యమైన అంశాలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరావు, కళాశాల డైరెక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు.



# ఈనాటి అద్భుతాలన్నీ ఒకనాటి ఆలోచనలే

## - గుండాల కృష్ణ

## - ఎస్.బి.ఐ.టి.లో సృజనాత్మకంగా సాగిన బూటా క్యాంప్

ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:





ప్రస్తుతం అద్భుతంగా కనిపించేవన్ని ఒక నాటి ఆలోచనలలోనుంచి ఉద్భవించినవే నని యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం కళాశాలలోని ఇన్నోవేషన్ సెల్ ద్వారా నిర్వహించిన అంతర్గత హ్యాకథాన్, ఐడియ బూట్ క్యాంప్ కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ తీక్షగా గమనిస్తే ప్రతి విషయంలోను సృజనాత్మకత కనిపిస్తుందని, సమాజంలో జరిగే మార్పులన్ని ఆలోచనలను ఆచరణలో పెట్టడం ద్వారానే సాధ్యమైనవని గుర్తు చేసారు.జాతీయ విద్యాశాఖ, విద్యాశాఖ ఇన్నోవేషన్ సెల్, ఎఐసిటిఈ వారు సంయుక్తంగా నిర్వహించే స్మార్ట్ ఇండియా హ్యాకథాను సిద్దపడు ఉద్దేశ్యంతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా థింక్బాండ్ సి.ఈ.ఒ. అండ్ డైరెక్టర్ వరదా శ్రీనివాస్, టెక్ స్నాప్ ఏ.ఐ. చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ సాయిపవన్ సాకేత్, టాస్క్ తెలంగాణ ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరదా శ్రీనివాస్ మాట్లాడుతూ తరగతి గదిలోనే రేపటి సమాజం తయారవుతుందని తెలిపారు. సాయిపవన్ సాకేత్ మాట్లాడుతూ ప్రతి అలోచన మొదట వింతగానే కనిపిస్తుందని, పట్టు వదలకుండ ప్రయత్నించినపుడే అద్భుతం సృష్టించగలమని తెలిపారు. నిన్నటి తరం ఆలోచనల నుంచే నేటి ఇంటర్నెట్ ఆవిర్భవించిందని బాలు ప్రవరాఖ్య వ్యాఖ్యానించారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి మాట్లాడుతూ తమ కళాశాల ఇన్నోవేషన్ సెల్ విద్యార్థుల ఆలోచనలకు పదును పెట్టె క్రమంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ఛైర్మన్ శ్రీచైతన్య, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్, ఇన్నోవేషన్ సెల్ హెడ్ మురళిమోహన్, కోఆర్డినేటర్ పి. అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, హెచ్.ఒ.డిలు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




# జూలూరుపాడు మాజీ జెడ్పీటీసీ సురేష్‌కు మున్నూరు కాపు సంఘం ఘన నివాళులు

ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మాజీ జెడ్పీటీసీ రోకటి సురేష్ మృతి పట్ల పలువురు మునూరు కాపు సంఘ నాయకులు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తంచేశారు.ఆయన మృతి వార్త తెలిసి మున్నూరుకాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ప్రముఖులు శీలంశెట్టి వీరభద్రం,ఆకుతోట ఆదినారాయణ,వల్లాల ప్రసాదరావు,బాలిశెట్టి సుందర్ రాజు, గోపిశెట్టి వెంకటేశ్వర రావు, బీఆర్ఎస్ నాయకుడు భూపతి శ్రీనివాసరావు,సీపీఎం మండల కార్యదర్శి యాస నరేష్ తదితరులు జూలూరుపాడు మండలం పాపకొల్లు చేరుకుని దివంగత సురేష్ భౌతికకాయాన్ని సందర్శించి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దివంగత సురేష్ సతీమణి శిరీష, కుమారుడు రేవంత్ కుమార్, కూతురు పూజిత, వారి కుటుంబ సభ్యులను వారు పరామర్శించి ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రజల అర్జీలను పరిష్కరించాలి

## - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

## - ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త :



ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.తూటికుంట్ల గ్రామ రైతులు అమరావతికి వెళ్ళు రోడ్డు నిర్మాణంలో 61, 64 సర్వే నెంబర్ వద్ద కొత్త బంధం చెక్ డ్యాం వరద నీళ్లు వెళ్ళుటకు ఒక్క కానా మాత్రమే నిర్మిస్తున్నారని, అది సరిపోక మొన్న కురిసిన భారీ వర్షాలకు పంట పొలాల మీద వెళ్లడం జరిగిందని, మరొక కానతో బ్రిడ్జి నిర్మాణం చేయాలని దరఖాస్తు చేసుకోగా పిడి ఎన్.హెచ్.ఏ.ఐ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం బుర్హాన్ పురంకు చెందిన యనమందల కృష్ణ బాబు, తన కుమారుడు యనమందల వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్రం కోసం మరణించారని, అమరుల కుటుంబాలకు ప్రకటించిన ప్రభుత్వ ఉద్యోగం తమ కోడలికి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన జొన్నలగడ్డ హారిక, తనకు ఎస్సి గురుకుల పాఠశాలలో 8వ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్సి గురుకులాల జోనల్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరానికి చెందిన ఎం. సుశీల, తనకు సొంత ఇల్లు లేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేదా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లాప్ టాప్స్ వితరణ

పెనుబల్లి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:



మండల పరిధిలోని విఎం బంజర హైస్కూల్లో కోడ్ హోప్ గ్లోబల్ సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ విజిఎఫ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెనుబల్లి, వేంసూరు, ఖమ్మం మండలాల ప్రభుత్వ హైస్కూళ్ళ విద్యార్థులకు సానిటరీ ప్యాడ్స్, ఇన్సినేటర్స్ సైన్స్ ల్యాబ్ మెటీరియల్ ఇంజనీరింగ్ రూరల్ మెరిట్ విద్యార్థులకు 15 లాప్టాప్స్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీఎంవో ఖమ్మం బి ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో, పెనుబల్లి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ యూసఫ్, విజిఎఫ్ ట్రస్ట్ డైరెక్టర్లు బెల్లంకొండ శ్రీనివాస్ రావు, తోటకూర నాగేశ్వరరావు, భద్రకాళి, రజని, నాగుల రాంబాబు, రెండు మండలాల హెచ్ఎంలు, స్కూల్ ఇన్చార్జ్ వివి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసుల్లో నేరస్తులు తప్పించుకునే అవకాశం లేదు

## - అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:




పోక్సో కేసుల్లో నేరస్థులకు తప్పించుకునే అవకాశం లేదని అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో భరోసా కన్వెర్జెన్సీ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయం కాన్ఫిరెన్స్ హాల్లో సోమవారం జరిగింది. ముఖ్యతిధిగా మొదటి అదనపు జిల్లా జడ్జి కె.ఉమాదేవి హాజరై భాదితులకు భరోసా, నష్టపరిహారం, పునరావాసం తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..18 ఏళ్లలోపు పిల్లలపై లైంగిక వేధింపులను అరికట్టడానికి బలమైన చట్టంగా పోక్సో యాక్ట్ రూపొందించబడిందని అన్నారు. ఈ చట్టం కింద నమోదైన నేరాలు బాధితుల మరియు నిందితుల మధ్య రాజీ పడే అవకాశం లేదు కాబట్టి బాధితులు నిర్భయంగా పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయాలని అన్నారు. బాధితులు ఫిర్యాదు చేస్తే నిందితులకు కఠిన శిక్షలు పడి బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. చట్టం కింద లైంగిక వేధింపులకు పాల్పడిన వారికి గౌరవ న్యాయస్థానం కఠినమైన జైలు శిక్షలు విధిస్తారని, కొన్నిసార్లు జీవిత ఖైదు వరకు శిక్ష పడే అవకాశం ఉందని అన్నారు. అదేవిదంగా భాదితులకు ప్రభుత్వం భరోసా, నష్టపరిహారం, పునరావాసం, విద్య, వైద్య సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు.సమావేశంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఎస్పీ శ్రీధర్. డీసీపీవో విష్ణువందన, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ భారతీరాణి, విద్య శాఖ, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్, వైద్య శాఖ, భరోసా సెంటర్ అధికారులు పాల్గొన్నారు.

# ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు చేస్తే చర్యలు తప్పవు

## - ధర్నా చౌక్ లోనే ధర్నాలు చేసుకోవాలి

## - రఘునాథపాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త :

ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలకు పాల్పడవద్దని, ధర్నా చౌక్ లోనే ధర్నాలు చేసుకోవాలని రఘునాథపాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ప్రాంతంలో ఏఐటీయూసీ ఏ ఎన్ యం కార్యకర్తలు తోట రామాంజనేయులు మరియు గాదె లక్ష్మీనారాయణ మరియు కొంతమంది, అదే విధంగా సిపిఐ పార్టీకి చెందిన భాగం హనుమంతరావు మరియు దండి సురేష్ మరియు కొంతమంది అదేవిధంగా యం ఆర్ పీ ఎస్ కార్యకర్తలు తూరుగంటి అంజయ్య మరియు కూరపాటి సునీల్ మరియు కొంతమంది కలిసి సంబంధిత అధికారుల నుండి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా జిల్లా కలెక్టర్ ఆఫీస్ మెయిన్ గేట్ వద్ద గుమిగుడి వచ్చి పోయే ప్రజలకు మరియు వాహనాలకు ఇబ్బంది కలిగించి ఖమ్మం నుండి సత్తుపల్లి కి వెళ్లే నేషనల్ హైవే పై ట్రాఫిక్ కు అంతరాయం కలిగించినందున పై వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు ధర్నా చౌక్ లో మాత్రమే ధర్నా చేసుకోవాలి కలెక్టరేట్ గేట్ ముందు ఎవరైనా ప్రజలకు మరియు అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తే వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకొంటామని సిఐ ఉస్మాన్ షరీఫ్ హెచ్చరించారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు తహశీల్దార్‌కు సామాజిక కార్యకర్త కర్నె రవి వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 08 :

మణుగూరు మండల ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక కార్యకర్త కర్నె రవి సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో తహశీల్దార్ అద్దంకి



నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు ముట్టడి

మణుగూరు, పభాతవార్త, సెప్టెంబర్ 08 :

రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షులు పిలుపుమేరకు మాలమహానాడు పినపాక నియోజకవర్గ ఇన్‌చార్జి ఎన్.అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో వర్గీకరణకు వ్యతిరేకంగా 99జీవో సవరించేవరకు రోస్టర్ పాయింట్లను 22 నుంచి 16వరకు తగ్గించాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం ముట్టడించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, అశ్వాపురం మాలమహానాడు అధ్యక్షులు మణికుమార్, మేకల భాస్కర్, చల్లా రాజేష్, మాజీ ఎంపీటీసీ మేకల రవి, గుంటక ఏసేవ్, దేగల




సంపత్ కుమార్, దేగల సంసోన్, మేకల లక్ష్మణరావు, పిట్టా శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 08 :



మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండలంలోని ఎంపీపీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. మణుగూరు మండలంలో మండల పరిషత్, జిల్లా పరిషత్, ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేకంగా చర్చించి ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేకంగా చర్చించినట్లు, మండలంలో మొత్తం 35,480మంది ఓటర్లు ఉన్నారని వారి కోసం 60పోలింగ్ స్టేషన్లు ప్రతిపాధించామని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ ముసాయిదా జాబితాలను అన్నిరాజకీయ పార్టీల ప్రతినిధులకు పంపిణీ చేసినట్లు, ఈ జాబితాలో ఏవైనా తప్పులు, అదనపు చేర్పులు, తొలగింపులుంటే రాతపూర్వకంగా సమర్పించాలని రాజకీయపార్టీల ప్రతినిధులను కోరినట్లు, తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాలను ఈ నెల 10న ప్రచురిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు ప్రారంభం

పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8:

మండలస్థాయి క్రీడా ఎంపికలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇ బయ్యారంలో సోమవారం ఘనంగా ప్రారంభించడం జరిగింది అని మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య తెలిపారు. అండర్ 14, అండర్ 17 విభాగాలలో బాలురు,బాలికలు కబడ్డీ, కోకో,వాలీబాల్ క్రీడాంశాలలో మండల స్థాయి టీములను ఎంపిక చేసినట్లు అయన తెలిపారు. పినపాక,కరకగూడెం మండలాల మండల స్థాయి టీములతో ఈ నెల 9న జోనల్ స్థాయి టీమ్ ల ఎంపికకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో సునీల్ కుమార్,



ఎస్సై సురేష్,పినపాక జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. రమణ,వ్యాయామ ఉపాధ్యాయులు వీరన్న, ఆదినారాయణ,బాలరాజు, అనిల్ కుమార్ , రాములమ్మ,వరలక్ష్మి పాల్గొన్నారు.

## ఎన్‌సిసి క్యాంపును సందర్శించిన కలెక్టర్

అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 8 :

అశ్వాపురంలో మండలంలోని మిట్ట గూడెం డిగ్రీ బాలుర కళాశాలలో జరుగుతున్న ఎన్ సి సి క్యాంపును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వి జితేష్ పాటిల్ సందర్శించారు.కల్నల్ కమాండింగ్ ఆఫీసర్ సంజీవ్ కుమార్ భద్ర క్యాంప్ గురించి కలెక్టర్ కు వివరిస్తూ ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్ తదితర జిల్లాల నుంచి 700 క్యాడెట్స్ వచ్చారని సోమవారం రిజిస్ట్రేషన్ ప్రారంభించి తరగతులును ఈనెల 9 నుండి ప్రారంభించి 17 వ తేదీ తో ముగుస్తామని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ విధంగా శిక్షణ ఇవ్వడం చాలా ప్రాముఖ్యమని వారు భవిష్యత్తులో అన్ని రకాల ఆర్మీ, పోలీస్, మరికొన్ని రంగాలలో తదితర శాఖలకు వెళ్లడానికి ఈ శిక్షణ మరియు సర్టిఫికెట్లు ఉపయోగకరమని అన్నారు. శిక్షణ నిమిత్తం



రథంగుట్ట,తుమ్మలచెరువు తదితర ప్రాంతాలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అడ్మిషన్ స్టేట్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవ్, కళాశాల ప్రిన్సిపల్ రవి, మండల తహశీల్దార్ ఎ మణిధర్ ఎంపీ ఓ ముత్యాలరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి ఉపాధ్యాయులే మార్గదర్శకులు

**- కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**- ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం**

కరకగూడెం, ప్రభాతవార్త:



సమాజానికి నిజమైన దిక్సూచి, మార్గదర్శ కులు ఉపాధ్యాయులేనని వారిని సముచితంగా గౌరవించుకోవడం మనందరి కర్తవ్యమని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబర్ ఐదును పురస్కరించుకొని సోమవారం నాడు మండల విద్యా వనరుల కేంద్రం లో ఘనంగా సన్మానకార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి జి.మంజుల అధ్యక్షత నిర్వహించారు. ఆకస్మిక తనిఖీలలో వచ్చిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పటేల్ మండలంలోని వివిధ పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ..ఉపాధ్యాయులు సమాజ భవిష్యత్ నిర్మాణ శిల్పులు వారి సేవలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్థానిక ఉపాధ్యాయులు, సిఆర్పిలు ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

**- మండల ఆదివాసీ జెఏసి**

కరకగూడెం, ప్రభాతవార్త:

మండలంలోని భట్టుపల్లి గ్రామంలో గల కొమరం భీమ్ విగ్రహానికి సోమవారం మండల ఆదివాసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుప్రీం కోర్టులో కేసు వేసిన తెల్లం వెంకటరావు సోయం బాపురావు ఫోటోలకు పాలాభిషేకం చేసి కరకగూడెం మండలం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనటానికి వస్తున్న కలెక్టర్ ను కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని వినతిపత్రం అందజేశారు.అనంతరం అక్కడి నుండి కరకగూడెం మండల కేంద్రానికి బైక్ ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రంలోని అంబేద్కర్






విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మాజీ ఎంపీ సీతారామ్ నాయక్ ఆదివాసీ సమాజంపై చేసిన అనుచిత వ్యాఖ్యలును ఖండిస్తూ ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం మండల తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ కి కూడా వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ..ఆదివాసి సమాజ హక్కుల పరిరక్షణ కోసం ఎలాంటి వెనుకడుగు ఉండదని,లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తప్పించే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.సుప్రీంకోర్టులో నడుస్తున్న కేసు విషయంలో లంబాడి నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మండల జేఏసీ నాయకులు ఖండించారు.

## ఘనంగా ఎమ్మెల్యే కోరం జన్మదిన వేడుకలు..

- కేకులు కట్ చేసి సంబురాలు..
- రక్తదాన శిబిరం నిర్వహణ..
- మహిళ కార్మికులకు చీరల పంపిణీ..
- ఆటో డ్రైవర్స్ చొక్కాల అందజేత..

ఇల్లందు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:





ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో స్టేజీలను ఏర్పాటు చేసి జన్మదిన కేకులను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబురాలు జరుపుకున్నారు. పట్టణంలోని సీఎస్పి బస్తీలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పట్టణం, మండలంలో నీ మీద విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు మహిళా కార్మికులకు చీరలు, ఆటో డ్రైవర్లకు కాకి చొక్కాలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద భారీ కేకును కట్ చేసి సుమారుగా 2000 వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యంపిడిఓ కార్యాలయంలో మైనార్టీ పథకం క్రింద మంజూరైన కుట్టు మిషన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యేను గజమాలతో పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. తమ అభిమాన నేత, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నిత్యం ప్రజాసేవలో ఉంటూ, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్, ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు, హరి హర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, సీనియర్ నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, చిట్టిబాబు, ధనుంజయ్, నరసింహారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లి రాజు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఈసం లక్ష్మణ్, నాయకులు జాఫర్, ఎస్. కె. జానీ, యండి. ఇబ్రహీమ్, గోచికొండ సత్యనారాయణ, గోచికొండ శ్రీదేవి, నంద కిషోర్, సుదర్శన్ కోరి, మాజీ వైస్ చైర్మెన్ జానీ పాషా, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనదారుడు కి తృటిలో తప్పిన పెను ప్రమాదం..

- ఆదుకున్న 108 సత్తుపల్లి సిబ్బంది..

సత్తుపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:



సత్తుపల్లి మండలం మేడిశెట్టి వారి పాలెం క్రాస్ రోడ్డు కు చెందిన ఉమ్మడి సర్వేశ్వరరావు (45) కిష్టారం గ్రామం నుంచి సత్తుపల్లి వైపు వస్తుండగా సింగరేణి ఓసీ లారీ ఆఫీస్ దగ్గర టర్నింగ్ లో సోమవారం రాత్రిద్విచక్ర వాహనంతో పాటు లోయలో పడిపోయాడు. సమాచారం అందుకున్న 108 సత్తుపల్లి సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయాలు పాలైన ఉమ్మడి సర్వేశ్వరరావు ని అంబులెన్స్ లో ఎక్కించుకొని మెరుగైన వైద్యం అందిస్తూ ఆధునిక వైద్య విధానంలో మెడపట్టి పెట్టి చికిత్స అందిస్తూ సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. విధుల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ పైలెట్ ఏకాంత్ లు ప్రభుత్వ ఏరియా ఆఫీస్ లో చేర్పించారు. సకాలంలో స్పందించిన సత్తుపల్లి 108 సిబ్బందిని అక్కడే గుమ్ము కూడిన జనం అభినందించారు.

## బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్ క్రీడాకారులు

- విద్యార్థులను అభినందించిన అధ్యాపకబృందం
- క్రీడల్లో రాణించి కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్ష
- మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల ప్రిన్సిపాల్ ఎస్కే బురాన్

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 08(ప్రభాతవార్త):



రాష్ట్రస్థాయిలో జరగనున్న బాల్ బ్యాడ్మింటన్ క్రీడా జట్టులో క్రీడాకారుల ఎంపికల పోటీలకు అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల కళాశాల క్రీడాకారులు జిల్లా జట్టులో స్థానం దక్కించుకున్నారని. ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్ కళాశాల ప్రిన్సిపాల్ బురాన్ తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాస్థాయిలో క్రీడాపోటీలను బోనకల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల్లోని మైదానంలో ఆదివారం నిర్వహించారని. బాల్ బ్యాడ్మింటన్ క్రీడా జిల్లా జట్టులో జూనియర్ విభాగంలో కళాశాల క్రీడాకారులు ధనుష్, శ్రీహరి, ఎం రఘురాం, ఎం చరణ్, జానకిరామ్. సబ్ జూనియర్ విభాగంలో కె వినయ్ అత్యంత ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అధ్యాపక బృందం అభినందించారు. క్రీడల్లో రాణించి ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్ కళాశాలకు మంచి పేరు తేవాలని. కళాశాల స్పెషల్ ఆఫీసర్ బురాన్ ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి జూనియర్ జట్టులో క్రీడాకారుల ఎంపికలకు క్రీడా పోటీలకు తేదీలు ప్రస్తుతం ఖరారు కాలేదని. రాష్ట్ర 44వ బాల్ బ్యాడ్మింటన్ సబ్ జూనియర్ జట్టులో క్రీడాకారుల ఎంపికలకు క్రీడా పోటీలు జనగామ జిల్లాలోని జఫర్గఢ్ మండలం, కునూరులో జిల్లా పరిషత్ హైస్కూల్లో ఈనెల(సెప్టెంబర్ )13,14 వ తేదీల్లో జరుగుతాయని. బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సెక్రెటరీ బొంతు శ్రీనివాస్ తెలియజేశారు. క్రీడాకారులను అభినందించిన వారిలో కళాశాల స్పెషల్ ఆఫీసర్ ఎస్కె బురాన్, అధ్యాపకులు ఆర్సిఓ సిహెచ్ రాంబాబు, డీటీఓ బ్యాలా రాణి, ఏటీపీ శ్రీకాంత్, డిప్యూటీ వార్డెన్ మధు, పీడీ డాక్టర్ రఘువరన్ తదితర అధ్యాపకులు ఉన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

చుంచుపల్లి, సెప్టెంబర్ 8 - ప్రభాతవార్త:



చుంచుపల్లి మండల ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జి హెచ్ ఎస్ బాబు క్యాంపులో చుంచుపల్లి మండల విద్యాశాఖ అధికారి బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి బాలాజీ, జి హెచ్ ఎస్ హెచ్ఎం నీరజ, జెడ్పిహెచ్ఎస్ గౌతమ్ పూర్ హెచ్ఎం రాములు, కాంప్లెక్స్ సెక్రటరీస్ రాజయ్య , వశ్యాలు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ... ప్రభుత్వం పాఠశాలలకు అనేక సౌకర్యాలు కల్పిస్తుంది కాబట్టి పాఠశాలలను బలోపేతం చేయవలసిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయునికి ఉన్నదని గుణాత్మక విద్యతో పాఠశాలను అభివృద్ధి చేయాలని కోరడం జరిగింది.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మాథ్స్ టీచర్ శ్రీనివాసరావుని ఘనంగా సన్మానించిన జీఎం

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:



గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన సింగరేణి పాఠశాల లెక్కలు మాస్టార్ బి శ్రీనివాస్ రావు ని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం లో జి.యం వి.కృష్ణయ్య, అభినందిన్చి, ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జి.యం మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సింగరేణి పాఠశాల ఇల్లందు నుండి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా బి శ్రీనివాసరావు మాథ్స్ టీచర్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాగే మిగితా ఉపాధ్యాయులు మీకు సింగరేణి పాఠశాల మంచి పేరు తేచుకోవాలని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు ఉత్తమ బోధకులుగా నిలవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి.జి.యం.(పర్సనల్) అజ్మీర తుకారాం, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి. శ్యాం ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు నరసమ్మ సీతామాలక్ష్మి సాఫ్ సెక్రటరీ ఏ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న మల్లి బాబు యాదవ్

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :




ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిననను పురస్కరించుకొని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులుతో భారీ ఎత్తున ఇల్లందు క్యాంప్ ఆఫీస్ కి చేరుకొని ఎమ్మెల్యేకు, సతీమణి లక్ష్మిలకు శాలువా కప్పి బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని ఆనందోత్సాహాలతో పండుగలాగా సంబరాలు చేశారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఎమ్మెల్యేగా రెండుసార్లు, జడ్పీ చైర్మన్ గా, వివాదరహితుడుగా, నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మా అన్న కనకయ్యకు తెలంగాణ ప్రజల ఆరాధ్య దేవత సమ్మక్క సారలమ్మ తల్లి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని, ఇంకా ఉన్నత పదవులు అలంకరించాలని, ఎమ్మెల్యే అందుబాటులో లేనప్పుడు సోదర భావంతో లక్ష్మీ మాకు అన్నదండలుగా ఉంటున్నారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లుగా మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాద్, సేలం పుల్లయ్య బాధావత్ నాగరాజు గుగులోతు రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకరాచార్యులు కవితలు ఆలోచనాత్మకంగా ఉంటాయి

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**

ప్రభాకరాచార్యులు వ్రాసిన కవిత్వం ఆలోచింపచేసేదిగా ఉంటాయని తెలంగాణా సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు నందిని సిద్ధారెడ్డి అన్నారు. ఆర్ట్ ఫౌండేషన్ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ జానపద అకాడమి తొలి



అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బిర్లా ఆడిటోరియంలో ఆదివారం రాత్రి జరిగిన పుస్తకావిష్కరణ సభలో ప్రభాకరాచార్యులు వ్రాసినప్రభాతకెరటాలు కవితాసంపుటిని తెలంగాణా సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు నందిని సిద్ధారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే సాహిత్యం తెచ్చిన కవి కలకాలం గుర్తుండిపోతాడని ప్రభాకరార్యుల రచనలు సమాజహితం కోరేవిగాను ఆలోచింపచేసేవిగాను ఉంటాయని అన్నారు. ప్రముఖ సాహితీవేత్త రాయలసీమ పూర్వ డిఐజి ఇక్బాల్, కేంద్రసాహిత్య అకాడమి అవార్డు గ్రహీత బాలసాహితీవేత్త నారంశెట్టి ఉమామహేశ్వరరావు, ధర్మకేతనం అధ్యక్షులు రఘు వీరప్రతాప్, నేటినిజం సంపాదకులు బైసదేవదాస్, కన్నడ కవులు జోషి,రమేష్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యం

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో ఆదర్శనగర్‌కాలనీకు చెందిన 33 సంవత్సరాలు గల రాయపూడి తులసీ అదృశ్యం శనివారం రాత్రి 11 గంటల సమయంలో అదృశ్యమైంది. తరుచూ ఫోన్‌లో మాట్లాడుతున్నందున తన భర్త మందలించాడనే మనస్థాపంతో ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో వెళ్ళిపోయిందని తులసీ తల్లి వీర్ల రమణ ఆదివారం పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొని ఉంది. ఇంటి నుంచి వెళ్ళేటప్పుడు బేబీ పింక్ పంజాబీ డ్రెస్ వేసుకుని ఉందని, 4.5 అడుగుల ఎత్తు ఉంటుందని తెలియజేసింది. ఈ మేరకు పట్టణ ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా తులసీకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

## పేటలో మండల స్థాయి టిఎల్‌ఎం మేళ

**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**

మండల కేంద్రం అశ్వారావుపేటలో మండల స్థాయి టీఎల్‌ఎం మేళా స్థానిక గిరిజన గురుకుల ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగింది. ఉపాధ్యాయుల బోధనలో వినూత్న పద్ధతులను అనుసరించడం



కోసం, బోధనను మెరుగుపరచుకోవడం కోసం ఏర్పాటుచేసిన ఈ మేళాలో మండలంలోని 58 ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మొత్తం 150 మంది ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ మేళాలో ఉపాధ్యా



యులు తమ బోధనను మెరుగుపరచుకోవడానికి అవసరమైన సూచనలను కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్‌కు అందించారు. మండల స్థాయిలో జరిగిన ఈ మేళాలో విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. తెలుగులో నారంవారిగూడెం, తిరుమలకుంట ఎంపిపిఎస్‌లు, ఇంగ్లీష్‌లో నారంవారిగూడెం ఎంపిపిఎస్, మద్దికొండ ఎంపిపిఎస్, గణితంలో గాండ్లగూడెం, వడ్డిరంగాపురం ఎంపిపిఎస్ పాఠశాలలు, ఇవిఎస్‌లో ఆసుపాక, పండువారిగూడెం పాఠశాలలు దక్కించు కున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది,ఎంఆర్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీలో పటిష్ట చర్యలు: మంత్రి తుమ్మల

### రైతువేదికల వద్ద యూరియా పంపిణీ అన్నదాతల హర్షం

**దమ్మపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**

యూరియా పంపిణీలో క్యూ లైన్స్ తోపులాటలు లాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు సజావుగా యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశాలు జారీ చేశారు. గత కొద్ది రోజులుగా యూరియా పంపిణీలో తలెత్తిన సమస్యలు పునరావృతం కాకుండా రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా 500ల రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ చేపట్టారు. రైతులకు ముందుగానే టోకెన్లు జారీ చేసి క్యూ లైన్లు లేకుండా తోపులాటలు వాగ్వివాదాలు లేకుండా యూరియా పంపిణీ సజావుగా సాగుతుండటంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యూరియా పంపిణీ పై మంత్రి తుమ్మల ఆదేశాలతో వ్యవసాయ శాఖ కార్యాలయంలో అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ మొదటి రోజు ఎలాంటి ఆందోళనలు లేకుండా సజావుగా సాగుతుండటంతో అదే పద్ధతిలో పకడ్బందీగా యూరియా పంపిణీ చేయాలని మంత్రి తుమ్మల అధికారులకు దిశానిర్దేశం చేశారు. జియో పాలిటిక్స్ వల్ల యూరియా ఇంపోర్ట్ లేకపోవడం, దేశీయంగా ఉత్పత్తి డిమాండ్ కు తగ్గట్టు లేకపోవటం వల్ల తెలంగాణ లోనే కాకుండా దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో యూరియా సరఫరాలో కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారనీ మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో ఆగస్ట్ లో అదనంగా నలబై వేల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చుకున్నామని ఇక మీదట ప్రతి రోజు పది వేల మెట్రిక్ టన్నుల యూరియా వివిధ కంపెనీలు సరఫరా చేసేలా సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి తో యూరియా సరఫరా మెరుగు పడిరదని తుమ్మల తెలిపారు. కొన్ని పార్టీలు రాజకీయ స్వార్థంతో యూరియా పంపిణీ కేంద్రాల వద్ద కావాలని ఆందోళనలు చేసి రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం చేస్తున్నారని రైతులు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల కోరారు. రైతులకు ప్రజా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందనీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేశారు. ఈక్రమంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.









## మండల స్థాయి టీఎల్‌ఎం మేళ

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**

మండల స్థాయి టిఎల్‌ఎం మేళ మండల పరిధిలోని పట్వారి గూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం ఎంఈఓ కె.లక్షి ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దమ్మపేట ఎంపీడీవో



రవీంద్ర రెడ్డి హాజరయ్యారు. పిఎల్‌ఎం మేళను పర్యవేక్షి ంచి గెలుపొందిన వారికి, ఎం ఈ ఓ ,లక్షి ్మ, ఎంపీడీవో రవీంద్ర రెడ్డి




బహుమతులను ప్రధానం చేశారు. తెలుగు ,ఇంగ్లీష్, మా థ్స్, సబ్జెక్టు నందు గెలుపొందిన వారికి 10 వ తేదీన జిల్లాస్థాయి లో పాల్గొన వలసి ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు జగపతయ్య, రామకృష్ణారెడ్డి, పి. ఉషారాణి, ఆర్ మారెమ్మ, బి. సరళ, ఉపేందర్, వివిధ సంఘాల నాయకులు ఆర్ .రమేష్ కుమార్, ఎస్ ఎస్ సి ప్రసాద్, సురేష్, చెన్నారావు, ప్రసాద్ ,రామ్ దాస్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టులో అభ్యంతరాలను తెలియజేయండి

### ఎంపీడీవో రవీంద్ర రెడ్డి

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :**



ఓటర్ లిస్ట్ లోని అభ్యంతరాలను తెలియజేయాలని ఎంపీడీవో రవీంద్ర రెడ్డి అన్ని రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీ, జడ్పిటిసి పోలింగ్ కేంద్రాలు ఫోటో ఓటర్ లిస్ట్ ప్రకటించడం జరిగిందని వాటిలో అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియజేయాలని 10 వ తేదీ న ఫైనల్ ఓటర్ లిస్ట్ ను ప్రచురించడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్, తెలుగుదేశం, టిఆర్ఎస్, సిపిఐ, సిపీఎం తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## యూరియా కోసం వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద రైతులు నిరసన

<u>వైరా సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:</u>

వైరా వరి నాట్లు వేసి ఏబై,ఆరవై రోజులు అవుతుంది సమయం మించిపోతుంది యూరియా వరి పంటకు అందించకపోతే దిగుబడిపై ప్రభావం చూపి రైతులు నష్టపోయే అవకాశం ఉందని తక్షణమే యూరియా అందించాలి అని సోమవారం వైరా మండల వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ యూరియా అందుబాటులోకి వచ్చింది అని ప్రకటనలు చూసి రైతులు తెల్లవారుజామున నుంచి సోసైటి గోదాములు, యూరియా సరఫరా కేంద్రాలు వద్ద క్యూ కడుతున్నారు అని అన్నారు. వారానికి ఒకసారి యూరియా సరఫరా




చేయుడం తో ఇప్పటి వరకు కొందరు రైతులకు ఒక యూరియా బస్తా లభించక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.వ్యవసాయం చేసే మహిళ రైతులు, వృద్ధులు,వికలాంగులు క్యూ లైన్ లో నిలబడలేక,రోజులు తరబడి యూరియా సరఫరా కేంద్రాలు చూట్టూ తిరగలేక నానా అవస్థలు పడుతున్నారు అని అన్నారు.వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో అధిక విస్తీర్ణంలో వరి సాగు చేసిన నేపథ్యంలో జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి తో వైరా రైతులకు యూరియా సరఫరా పెంచాలని డిమాండ్ చేశారు.అనతరం మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజూఖాన్ కి వినతి పత్రం అందజేశారు, వ్యవసాయ అధికారి మాయన్ మంజూఖాన్ మాట్లాడుతూ మంగళవారం వైరా కేంద్రం లో యూరియా సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు,మండలం లో వరి సాగు ఎక్కువగా ఉన్న పరిస్థితి దృష్ట్యా జిల్లా అధికారులకు ఇప్పటికే నివేదిక అందించామని ఆ మేరకు యూరియా సరఫరా కూడా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్,తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు,నాయకులు పైడిపల్లి సాంబశివరావు, కామినేని రవి,చిత్తారు మురళి, యనమద్ది రామకృష్ణ, నారికొండ అమరేంద్ర, మాడపాటి రాజేష్, రైతులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ పోలింగ్ బూత్ పోలంపల్లిలో ఏర్పాటు చేయాలి.

### మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్

<u>కారేపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త</u>

సింగరేణి మండలం పోలపల్లి గ్రామంలో ఎంపీటీసీ ఎన్నికకు సంబంధించి పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్ గ్రామస్తులు వినతి పత్రాన్ని ఎంపీడీవో కు అందజేశారు. ఈ సందర్భంగా బద్రు నాయక్ మాట్లాడుతూ సింగరేణి మండలంలోని భాగ్యనగర్ తండా ప్రాదేశిక నియోజకవర్గం భాగ్యనగర్ తండా పంచాయితీ పోలంపల్లి గ్రామపంచాయతీ కలిపి ఒక ప్రాదేశిక నియోజకవర్గంగా ఏర్పడిందన్నారు. అయితే పోలంపల్లి గ్రామపంచాయతీ ఓటర్లు సుమారు నాలుగు కిలోమీటర్ల నుంచి 5 కిలోమీటర్ల వరకు నడుచుకుంటూ వచ్చి భాగ్యనగర్ తండాలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీటీసీ జడ్పిటిసి సంబంధించిన ఓట్లను వేస్తున్నారు దీంతో మా పంచాయతీ వేరువైన గతంలో భాగ్యనగర్ రెండుగా ఒక ప్రాదేశిత నియోజకవర్గం ఉండటంవల్ల ప్రస్తుతము మొత్తం కలిపి ఒకటే భాగ్యనగర్ తండా ప్రాదేశిక నియోజకవర్గం గా ఉందన్నారు. మా గ్రామ పంచాయతీ పరిధిలోని సుమారు 1500 మంది ఓటర్లు ఐదు కిలోమీటర్ల దూరం వచ్చి ఓట్లు వేయడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని అధికారులు పోల్లంపల్లి పంచాయితీ పరిధిలోని యుపిఎస్ గేట్ తండాలో ఎంపీటీసీ, జడ్పిటిసి సంబంధించిన ఓటింగ్ బూతులు ఏర్పాటు చేయాలని స్థానిక ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. అధికారులు ఈ విషయమై స్పందించి పోలంపల్లి గేట్ తండాలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నట్లు తెలిపారు.



## రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయాలి.

### వరదలకు నష్టపోయిన రైతాంగని ఆదుకోవాలి.

### అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్

<u>కారేపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త</u>

ప్రభుత్వం రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయాలని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరుతూ అఖిలభారత రైతు సంఘం సోమవారం మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగాఅఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం డివిజన్ కార్యదర్శి గుగులోతు తేజ నాయక్




మాట్లాడుతూ. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగానికి అవసరమైన యూరియాను సరఫరా చేయటంలో విఫలమైంద అన్నారు.రాష్ట్రం వాటాగా రావాల్సి ఉన్న 9.80 లక్షల మెట్రిక్ టన్నులలో కేవలం, 5.50 లక్షల టన్నులకు మాత్రమే సరఫరా చేసింది అందువల్ల మూడు లక్షల మెట్రిక్ టన్నుల పైగా యూరియా కొరత ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో వరి పత్తి మొక్కజొన్న పంటలను రైతులు అధిక విస్తీర్ణంలో సాగు చేశారని వాటికి యూరియా అవసరం ఉందని తెలుపుతూయూరియాను పొలాలకు వినియోగించకుంటే పంటలు ఏపుగా పెరగవని దిగుబడి తగ్గిపోతు ందన్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రావని రైతులు ఆందోళన గురవుతున్నారని కేంద్ర ప్రభుత్వం వెంటనే అవసరమైనంత యూరియా ఇవ్వాలని. డిమాండ్ చేశారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ మాట్లాడుతూ.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకపూర్వం వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలను రైతులకు గిట్టుబాటు అయ్యే విధంగా నిర్వహిస్తామని చెప్పి నేడు పూర్తిగా విస్మరించిందన్నారు. ఇప్పటికైనా స్వామినాథ సిఫారసుల ప్రకారం వ్యవసాయం ఉత్పత్తులు కనీస మద్దతు ధరలను ఉత్పత్తి ఖర్చులకు 50!! కలిపి నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.ఇటీవల తుఫాన్ ప్రభావం వల్ల వర్షాలకు పంటలు కొట్టుకుపోయిన వారికి తక్షణమే 50 వేలు పరిహారం చెల్లించాలనిపత్తి పంటకు కనీసం మద్దతు ధరను రూ10075/లు నిర్ణయించాల న్నారు.వ్యవసాయ ఉత్పత్తులు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నేతలు వడ్డే వెంకటేశ్వర్లు. పుల్లకాని సత్తిరెడ్డి అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రావుల నాగేశ్వరావు తాటిపాపారావు తదితరులు పాల్గొన్నారు.

## రెండు అదనపు పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయాలి

### వివిధ పార్టీల నేతల అభిప్రాయంవారి సూచనలు

### పరిశీలిస్తాం ఎంపీడీవో

<u>కారేపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త.</u>

సింగరేణి మండలంలో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా రెండు అదనపు పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయాలని వివిధ పార్టీలకు చెందిన నేతలు తమ అభిప్రాయాన్ని రాజకీయ పార్టీ నేతల సమావేశంలో వెల్లడించారు. రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎంపీటీసీ, జడ్పీటీసీ డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాపై సోమవారం ఎంపీడీవో శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సింగరేణి మండలం లో 16 ఎంపీటీసీ స్థానాలు ఒక జడ్పిటిసి స్థానానికి సంబంధించి 84 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు ఓటర్లకు తమ ఓటు హక్కును వినియోగించుకునే క్రమంలో రావోజి తండా గేట్ రేలకాయలపల్లి గ్రామాల్లో అదనపు పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయాలని కోరారని దానికనుగుణంగానే వారి విజ్ఞప్తిని పరిశీలిస్తామన్నారు. డ్రాఫ్ ఓటర్ల జాబితాకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలని రాజకీయ నేతలను కోరారు ఈ సమావేశంలో సూపరిటెంట్ రమేష్ వివిధ పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.






## నేటి నుండి కారేపల్లిలో ఆది కర్మయోగి అభియాన్ వర్క్ షాప్

<u>కారేపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త</u>

ఆదికర్మయోగి అభియాన్ కార్యక్రమమునకు సంబంధించి ఈనెల 9, 10 తేదీలలో ఉదయం 10 గం.లకు కారేపల్లి హై స్కూల్ నందు వర్క్ షాప్ ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. కారేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మాట్లాడుతూ మండలంలో ఎంపిక చేసిన గిరిజన గ్రామ పంచాయితీలైనబాజుమలాయి గూడెం ఉసిరికాయలపల్లి రేలకాయలపల్లి గేట్ కారేపల్లి కోమట్ల గూడెం మాదారం మాణిక్యారం గ్రామ పంచాయతీలకు సంబందించిన పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, వివో ఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు ఎస్జీటీలు మండల స్థాయి అధికారులను హాజరు కావాలని ఆదేశించారు అధికారులు వారికి ఆది కర్మయోగి పథకానికి సంబంధించి అవగాహన కల్పిస్తారు అన్నారు.. ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించి అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికను ఎంపిక చేసిన సభ్యులు గ్రామాల్లో రూపొందించి సంబంధిత అధికారులకు సర్వే అందజేస్తారు అన్నారు. దానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వానికి నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తానన్నారు ఈ స్కీములో జిల్లా అధికారులు పూర్తి వివరాలు తెలియజేస్తారని తెలిపారు. అదేవిధంగా ఐటీడీఏ శాఖకుసంబందించిన జిల్లా అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ఆయా పంచాయతీల కు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు సంబంధిత సిబ్బంది హాజరుకావాలని కోరారు.

## యూరియా పంపిణీ ప్రక్రియను పరిశీలించిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య

### రైతులు యూరియాను దఫ దపాలుగా వాడుకోవాలి

### ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు

### అధిక దిగుబడులకు నానో యూరియా, నానో డి ఏ పి దోహదం

### కామేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి

<u>కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:</u>

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్ల య్య,ఖమ్మం సహాయ వ్యవసాయ సంచా లకులు కొంగర వెంకటేశ్వరరావు సోమవా రం కామేపల్లి మండల పరిధిలోని కామే పల్లి సొసైటీ,కొండాయిగూడెం సొసైటీల ను సందర్శించి రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. అదేవిధంగా తాత్కాలికంగా పొన్నెకల్లు రైతు వేదికలో ఏర్పాటు చేసిన యూరియా సేల్ కౌంటర్ ను పరిశీలించి రైతులకు ప లు సూచనలు చేశారు.యూరియాని దఫ దఫాలుగా వాడుకోవాలని, నానో యూరి యా,నానో డి.ఏ.పి లను పిచికారి చేయా లని కోరారు.ఈ మేరకు రైతులకు అవగా హన కల్పించారు.యూరియా కొరత లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్య వసాయ శాఖ అధికారి బి.తారా దేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు జి.ఉష, బి.శ్రీ కన్య, జి.దీపక్ రెడ్డి,బి.జగదీశ్వర్,బి. భాస్కర్,ఏ.రవి కుమార్,కామేపల్లి సొసైటీ సెక్రెటరీ గాదె నాగయ్య,కొండాయిగూడెం సెక్రటరీ దొడ్డ ముత్తయ్య,సొసైటీ సిబ్బంది, రైతులు మాలపోలు గోపి,వల్లభనేని వెంక టప్పయ్య,హట్కర్ సక్రమ్,బోడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి..

**- డాక్టర్ మట్ట**

*సత్తుపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :*

కాలుష్య కోరలునుండి బయట పడాలంటే మానవ మనుగడకు ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ రోడ్ నెంబర్ 12 లో కమిషనర్ కే నరసింహం ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద విజయకుమార్ మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద, ఖాళీ స్థలంలో, మొక్కలు నాటి పర్యావరణం పరిరక్షించాలని ఆయన సూచించారు. గాంధీనగర్లోని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బాదం మొక్కలు నాటడం జరిగింది అని కమిషనర్ కె నర్సింహం చెప్పారు. నాటిన మొక్కలను పెంచాల్సిన బాధ్యత ప్రతి



ఒక్కరిపై ఉందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడుగాది చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఎండి కమల భాష, పింగళిశామ్యూల్, మున్సిపల్ సిబ్బంది అటవీశాఖ అధికారులు గ్రామస్తులు హాజరైన వారిలో ఉన్నారు.




## సింగరేణికాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించండి...

**- చలో ప్రజాభవన్‌కు వ్యక్తిగత దరఖాస్తులు తరలిరావాలి...**

**- పిఎస్‌సిడబ్ల్యూయు అధ్యక్షులు శరత్...**




*సత్తుపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో , ఈనెల 12న చలో ప్రజా భవన్ కార్యక్రమం కరపత్రలతో వచ్చి విజయవంతం చేయాలని జె వి ఆర్ సింగరేణి పిఓ కార్యలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్లతో సోమవారంప్రచారం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల సింగరేణి కాంట్రక్ట్ వర్కర్స్ యూనియన్ (పి యస్ సి డబ్ల్యూ యు) కొత్తగూడెం రిజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ పాల్గొని.. మాట్లా డుతూ, తెలంగాణ లో సింగరేణిలో పర్మినెంట్ కార్మికులు 40, వేల మంది ఉండగా, కాంట్రాక్టు కార్మికులు 30 వేల మంది 56 డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్నారని అన్నారు. ఒక్క పర్మినెంట్ కార్మికుడికి ఇచ్చే జీతంతో, 10, మంది కాంట్రాక్టు కార్మికులతో పని చేయించుకుంటున్నారని తక్కువ వేతనాలు ఇవ్వడం మూలానే ఇయ్యాల సింగరేణిలో లాభాలు వచ్చాయని గుర్తు చేశారు. ఈ లాభాలలో పోయిన సంవత్సరం 5000 రూపాయలు మాత్రమే కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చారని, ఈ వార్షిక లాభాలలో 20వేల రూపాయలు ఇవ్వాలని శరత్ డిమాండ్ చేశారు. గత 12 సంవత్సరాలుగా కార్మికుల వేతనాలు పెంచలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజులనే జీతాలు పెంచుతున్న అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని 20 నెలలు దాటినా ఈ హామీ అమలు కాలేదన్నారు. ఈ హామీల అమలు కొరకు, ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం మీద ఒత్తిడి పెంచేందుకు కాంట్రాక్టు కార్మికులు వ్యక్తిగత దరఖాస్తులతో ఈ నెల 12న హైదరాబాదులోని చలో ప్రజాభవన్ కు తరలిరావాలని శరత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి, నాగార్జున నరసింహారావు పెద్దిరాజు కళావతి భారతమ్మ శిరీష శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ సమావేశంకి హాజరైన ఎమ్మెల్యే

*సత్తుపల్లి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్ట విస్తృతస్థాయి సమావేశం హైదరాబాదులోని గాంధీభవన్లో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సోమవారం జరగగా ఈ సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ హాజరయ్యారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నటువంటి సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలందరికీ అందుతున్నాయని కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని పార్టీ మరింత బలోపేతం అయిందని ఈ సందర్భంగా సమావేశంలో వ్యక్తం చేశారు. జిల్లా మంత్రులైన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లా ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో విజయ డంక మోగిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం అభివృద్ధి వ్యవహారం పలు విషయాలపై చర్చించారు.

## మెడికల్ షాపుల మాయాజాలం

**- లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది ..**

**- నామమాత్రంగా డ్రగ్ ఇన్ స్పెక్టర్ల తనిఖీలు**

*కల్లూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త*

ఉమ్మడి జిల్లాల్లో మందుల షాపులు బినామీ వ్యక్తులే నిర్వహిస్తున్నారు. ప్రొఫెషనల్ ఫార్మసిస్టు ఆధ్వర్యంలో అవగాహన ఉన్న సిబ్బంది తో మాత్రమే దుకాణాలను నిర్వహించాలి. చాలా మంది తక్కువ వేతనంతో యువకులకు పనిలో పెట్టుకుంటున్నారు . మెడికల్‌పై పరిజ్ఞానం లేని వ్యక్తులు షాపులను నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు, ఏడీలు మెడికల్ షాపుల నిర్వాహకులతో ఒప్పందాలు చేసుకొని నిబంధనలకు పాతరేస్తున్నారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో ఒప్పందాలు చేసుకొని మందుల దుకాణాలు నిర్వహిస్తున్నారు.

**- మామూళ్ల మత్తులో కొందరు అధికారులు..**

డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ యాక్ట్ ప్రకారం ప్రతీ మెడికల్ షాపులో రిజిష్టర్డ్ ఫార్మసిస్టు ఉండాలి. బి ఫార్మసీ, ఎం ఫార్మసీ ఇలా ఏదో ఒక ఫార్మసీ కోర్సు చేసిన వారు మాత్రమే మెడికల్ షాపు నిర్వహించాలి.. మెడికల్ షాపులకు అనుమతిచ్చే సమయంలో ఔషధ నియంత్రణ శాఖ అధికారులు ఫార్మాసిస్టు ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయాలి. ఏరియా ఇన్‌స్పెక్టర్లు ఈ బాధ్యత నిర్వర్తించాలి. కానీ కొందరు ఏరియా ఇన్‌స్పెక్టర్లు మామూళ్ల మత్తులో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

**- పర్సంటేజీలు మాట్లాడుకొని...**

జనరిక్, నాన్ జనరిక్ అనే తేడా లేకుండా షాపుల నిర్వాహకులు ఔషధ కంపెనీలతో పర్సంటేజీలు మాట్లాడుకొని వైద్యులతో కుమ్మక్కై ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు స్పందించి నిబంధనలు పాటించని మెడికల్ షాపులు, కెమిస్ట్ డ్రగిస్ట్ ఏజెన్సీలపై దృష్టిసారించి నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి అని ప్రజలు కోరుతున్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ మట్టా దయానంద్

*కల్లూరు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*


కల్లూరు మండలం, పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాదిరాజు అన్నం రాజు తల్లి కీ“శే“రాలు మాదిరాజు సరస్వతి దశదిన కర్మకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కల్లూరు మండలం, లింగాల గ్రామానికి చెందిన కల్లూరు మండలం విలేఖరి వేము మోహన్ ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కల్లూరు మండలం, వాత్యా నాయక్ తండా కు చెందిన కాంగ్రెస్ నాయుకులు బానోతు శంకర్



తండ్రి బానోతు హుస్సేన్ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఏనుగు సత్యంబాబు. కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్తెనపల్లికి ఘన నివాళి

*పెనుబల్లి,సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*



విద్యుత్ పోరాట అమరవీరుడు సత్తెనపల్లి రామకృష్ణ 25వ వర్ధంతి వి యం బంజరు లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠ్రావు రామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యుత్ పోరాటంలో ప్రాణాలు అర్పించిన రామకృష్ణ ను ఆదర్శంగా తీసుకొని ప్రజా ఉద్యమాలు మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం. తిరుపతిరావు,హమాలి వర్కర్స్ నాయకులు మిద్దె స్వామి, తడికమళ్ళ.చిరంజీవి ,బుర్రి సీతారాములు, బొర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫిజియోథెరపీ దినోత్సవ వేడుకలు

*పెనుబల్లి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:*

నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరు శారీరిక శ్రమ లేకపోవడం వల్ల ఎన్నో రకాల వైకల్యాలకు గురవుతున్నారని ఫిజియోథెరపిస్ట్ మాగంటి ప్రభాకర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపీ ఎంతో అవసరమని, చిన్న పిల్లలు వయస్సు గల నుంచి పెద్ద వయస్సు గల వారికి అందరికీ ఎంతగానో ఉపయోగపడుతుందని, సత్ఫలితాలను రాబట్టు వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల పరిషత్ అధికారిని డి. అన్నపూర్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వికలాంగుల పిల్లలకు తినిపించి, స్వీట్లు, కేకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీలు కొండపల్లి మంజుల, తోట ప్రజ్ఞ, పిల్లలు, తల్లి



దండ్రులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల అవస్థలు అందని కూపన్లు

## యూరియా కోసం వచ్చి సొమ్మసిల్లి పడిపోయిన మహిళా రైతు

## యూరియా కూపన్ల కోసం తోపులాట, తొక్కిసలాట,

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):*

యూరియా కోసం రైతులు అనేక అవస్థలు, తంటాలు పడుతున్నారు. యూరియా ఒక్క కట్ట కూపన్ అయిన దక్కక పోతుందాని వందలాది మంది రైతులు ఆశతో గంటల తరబడి క్యూలైన్ నిల్చుని బారులు తీరి నిరీక్షి స్తున్నారు. వచ్చిన కొద్దిపాటి యూరియా దక్కకపోతుందా అని ఆశతో ఉన్నారు. యూరియా కూపన్ దక్కకపోగా అలసిపోయి సొమ్మసిల్లి పోతున్నారు. ఇంతలో ఆరుపులు, కేకల మధ్య తోపులాటలో నేలకొండపల్లి గ్రామం కు చెందిన మహిళా రైతు కూరాకుల మల్లమ్మ సొమ్మసిల్లి పడిపోయింది. నేలకొండపల్లి లోని రైతు వేదిక వద్ద సోమవారం స్థానిక పిఏసిఎస్ సొసైటీ , వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోఅధికారులు యూరియా పంపిణీ సందర్భంగా ఈ సంఘటన జరిగింది. మహిళా రైతు



కూరాకుల మల్లమ్మ గంటల తరబడి నిలబడి స్పృహ తప్పి పడిపోయిన తీరు అధికారుల నిరక్ష్య ధోరణికి అర్థం పడుతుంది. ఉదయం నుంచే రైతులు రైతు వేదిక వద్ద జాతర ను తలపించే విధంగా తండోపతండాలుగా తరలి వచ్చారు. ఒక చోటనే అధికారులు యూరియా కూపన్ల పంపిణీ చేపట్టడంతో ఒక్క మారుగా రైతులు ఒకరినొకరు నెట్టుకోవడం, తోపులాట జరగడంతోనే ఈ పరిస్థితి నెలకొంది. మహిళా రైతు కూరాకుల మల్లమ్మ సొమ్మసిల్లి పడిపోవటాన్ని గమనించిన స్థానిక రైతులు, కుటుంబ సభ్యులు మల్లమ్మను నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి ప్రథమ చికిత్స చేయడంతో కోలుకున్నారు. యూరియా కూపన్ కోసం ఉదయం 8 గంటలకు క్యూ లైన్లో నిల్చోని మధ్యాహ్నం 11గంట వరకు దాదాపు 5 గంటలపాటు మహిళా రైతు కూరాకుల మల్లమ్మ నిల్చుని ఉండటం వల్లనే ఈ పరిస్థితి కలిగిందని రైతులు చెబుతున్నారు. యూరియా కొరత తమ ప్రాణాల మీదకు తెస్తున్నదని రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేలకొండపల్లి మండలానికి 130 మెట్రిక్ టన్నుల యూరియా అలాట్మెంట్ జరగగా 70 మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పటికే వచ్చిందని, ఇందులో 15 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయగా మరొక 50 మెట్రిక్ టన్నుల యూరియా ఈనెల 9వ తేదీన పంపిణీకి వ్యవసాయ అధికారులు సిద్ధం చేశారు. ఇందుకోసం సోమవారం నేలకొండపల్లి రైతు వేదిక వద్ద అధికారులు రైతులకు యూరియా కూపన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మంగళవారం ఒక్కో రైతుకు ఒక కట్ట యూరియా మాత్రమే పంపిణీ చేసేందుకు ఒక్కో సెంటర్ కు 110 యూరియా కట్టలు అందించే విధంగా నిర్ణయించినట్లు తెలిసింది. రైతులకు పంపిణీ చేసేందుకు సోమవారం కూపన్ల పంపిణీ నిర్వహించారు. యూరియా కట్ట కూపన్ ల కోసం దాదాపు 1000 మంది దాకా రైతులు వచ్చారు. యూరియా కూపన్ లను దక్కించుకునేందుకు ఆధార్ కార్డులు, పాసుబుక్కులతో పోటీపడ్డారు. రైతులైన పురుషులు, మహిళలు యూరియా కూపన్ల కోసం క్యూ లైన్ లో గంటల కొద్ది నిలుచున్నారు. మంగళవారం రైతులకు పంపిణీ చేయనున్న యూరియా కోసం రైతులు ఒకరిని ఒకరు నెట్టుకుంటూ తోపులాట జరిగింది. రైతులను వరస క్రమంలో రావాలని సూచించటంతో ఎక్కువ సేపు ఉండటం ఇబ్బందిగా ఉంటుందని భావించిన రైతులు వారి వెంట తీసుకొచ్చిన పట్టాదారు పాసు పుస్తకాలు జిరాక్స్ లను క్యూలో పెట్టారు. స్థానిక మండల వ్యవసాయాధికారి యం.రాధ వరస క్రమంలో రైతులకు కూపన్లు జారీ చేస్తుండగా ఒక్కసారిగా రైతులు తోపులాట జరిగింది. అంతే అరుపులు, కేకల నడుమ గందరగోళంగా మారింది. ఒకే చోట ఇవ్వటం సాధ్యం కాకపోవటంతో గ్రామాల వారీగా ప్రత్యేక కౌంటర్ల ను ఏర్పాటు చేశారు. రైతులకు కూపన్లు వ్యవసాయాధికారులు, సొసైటీ అధికారులు, పోలీసు శాఖ అధికారులు కూపన్ల జారీ చేశారు. కాగా ప్రస్తుతం వచ్చిన యూరియా కే కాకుండా రానున్న యూరియా కు కూడ ముందుగానే కూపన్లు జారీ చేయటంతో పరిస్థితి గందరగోళంగా మారింది.అయినా, రైతులు యూరియా కూపన్ల కోసం అధికారులను ప్రాధేయపడటం కనిపించింది. యూరియా కొరత ఎప్పుడు తీరుతుందో తెలియదు. కానీ రైతులు పడుతున్న ఇబ్బందులు కోకొల్లలుగా ఉన్నాయి.



# విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసిన ఉన్నం బ్రహ్మయ్య

*నేలకొండపల్లి సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లి గ్రామంకు చెందిన వీరమల్ల కృష్ణ తన కుమారై గుణదర్శిని జ్ఞాపకార్థం స్థానిక ఎస్సీ,బీసీ కాలనీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వితరణగా అందజేసిన నోట్ బుక్స్ ,పెన్నులను సోమవారం నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య విద్యార్థులకు పంపిణీ చేశారు.అలాగే, అదే కాలనీ లోని అంగన్వాడీ కేంద్రం నందు పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గడ్డం లక్ష్మయ్య, నాయకులు శీలం వెంకటలక్ష్మి య్య, ఎస్.కె హుస్సేన్, బోయిన బలరామ్, ఖమ్మం కాంతారావు, కొందరబోయిన భాను, అక్కి సైదులు, వెంకన్న, లింగం ఉపేందర్, మేకల రామ్మూర్తి, దేగల రోశయ్య, నాగేందర్,పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శిపై ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు.!

## విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.

## యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్.

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 08(ప్రభాత వార్త)*

మండల పరిధిలోని బచ్చోడుతండా గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శిపైను వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేయాలని యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్ ఖమ్మం జిల్లా డిపిఓ ఆశలత కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్ పంచాయతీ కార్మికుల వద్ద వారి ఉద్యోగం పర్మినెంట్ చేస్తానని ఒక్కొక్కరి వద్ద రూ.4000 వేలు లంచం తీసుకున్నాడని, మరియు వారికి ఇప్పటివరకు వేతనం ఇవ్వకుండా, మానసికంగా శారీరకంగా ఇబ్బందులు పెడుతున్నారని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారంలో అక్రమాలు జరిగాయని తెలిపారు. నిత్యం గ్రామాల్లో వివాదాలు సృష్టిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కనుక క్షణమే విచారణ జరిపి పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని, గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, బచ్చోడు తండా గ్రామ పంచాయతీలో జరిగిన అవకతవకలపై కూడా విచారణ జరపాలని కోరారు. ఈ సందర్భంగా డిపిఓ ఆశలత ఈ స్పందిస్తూ వెంటనే పంచాయతీ కార్యదర్శి పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యదర్శి పై పోలీస్ స్టేషన్లో మరొక ఫిర్యాదు.ఇది ఇలా ఉంటే తిరుమలాయపాలెం స్థానిక పోలీస్ స్టేషన్లో బచ్చోడు తండా కార్యదర్శి విద్యాసాగర్ పై మరొక ఫిర్యాదు నమోదయింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన నాయకులు ధరావత్ వెంకన్న నాయక్ పాల్గొన్నారు.






# 18 ఎంపీటీసీలు....95 పోలింగ్ కేంద్రాలు, సదాశివాపురంలో నూతనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు

## నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లి మండలం నందుగతంలో 18 ఎంపీటీసీ పరిధిలో 94 పోలింగ్ కేంద్రాల ఉండగా, ఈ ఎన్నికలలో సదాశివాపురంలో నూతనంగా పోలింగ్ కేంద్రను ఏర్పాటు చేసినట్లు నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రవెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు మండల ప్రాదేశిక నియోజకవర్గాలు, పోలింగ్ కేంద్రాల



ఏర్పాటు, ఓటర్ల తుది ముసాయిదా జాబితా పై అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో యం.యర్రయ్య పలు అంశాల పై రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షి ంచారు. మండలం లోని 18 ఎంపీటీసీల పరిధిలో 49,533 ఓట్లు ఉన్నట్లు ఎంపీడీవో యం.యర్రయ్య చెప్పారు.మండలంలో మొత్తం 95 పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. అంతే కాకుండా ఎంపీటీసీ, జడ్పీటీసీఎన్నికలకు సంబంధించిన ఎన్నికల నియామావళిని అఖిల పక్షం నాయకులు ఏకగ్రీవంగా అమోదించారు. ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎంపీడీవో యం.యర్రయ్య కోరారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల తహశీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల బి.ఆర్.ఎస్ నాయకులు షేక్. హుస్సేన్, మండల సిపిఎం కార్యదర్శి కే.వీ.రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, కడియాల నరేష్, సుభాన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సీతారావమ్మ, మాదాసు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపక పోస్టుకు ధరఖాస్తుల ఆహ్వానం

## నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త):*

202526 విద్యా సంవత్సరానికి గానునేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అతిథి అధ్యాపక నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్, డాక్టర్ ఆలేటి పరంజ్యోతి సోమవారం స్థానిక విలేకరులకు తెలిపారు. కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులో ఒక్క పోస్టు ఖాళీ ఉందన్నారు. పీజీ లో కనీసం 55 శాతం (ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం) మార్కులు సాధించి ఉండాలన్నారు. నెట్, స్లెట్, సెట్ , పీహెచ్.డి కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. బోధన అనుభవం కలిగినవారు సర్వీస్ సర్టిఫికెట్ జతపరచాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తుకు సంబంధిత సర్టిఫికెట్లను జతపరిచి ఈనెల 10 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపు కళాశాలలో సమర్పించాలని ఆమె తెలిపారు.



# రైతులు అధిక ఆదాయం సంపాదించాలి

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**శాశ్వతంగా నిలిచిపోయేలా బాలుర వసతి గృహం నిర్మించాలి**

**వి వెంకటాయపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**రఘునాథపాలెం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**

లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయం సంపాదించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు సోమవారం ఖమ్మం నియోజకవర్గం పరిధిలోరఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలో 3 కోట్ల రూపాయల చేపట్టిన వెనకబడిన తరగతుల బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు, 30 లక్షలతో నిర్మించనున్న పశు వైద్యశాల భవనం, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు, ఖమ్మం నగర పాలక సంస్థ 9వ డివిజన్ పరిధిలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధులు 66 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. వి. వెంకటాయపాలెం పిఏసీఎస్ వద్ద ఏర్పాటుచేసిన సిఎస్ సి కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.... నీటిపారుదల శాఖతో రివ్యూ నిర్వహించి నష్టపోయిన గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల పంపిణీకి అవకాశం పరిశీలించాలని అన్నారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో ఖమ్మం లో పదిహేను ఎత్తిపోతల పథకాలు చేపట్టామని అన్నారు. రైతులు వరి కాకుండా ఆయిల్ పామ్, వక్క, జాజి, జాజి పత్రి వంటి లాభదాయక పంటలు సాగు చేసి శాశ్వతంగా పేదరికం నుంచి బయటపడాలని మంత్రి సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, విద్యతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ఉన్న ప్రాంతాలు ఆరుతడి పంటలు వేసుకోవాలని అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు. ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా పూర్తి చేయాలని, ఎక్కడా నాణ్యత లోపం రావడానికి వీలు లేదని అన్నారు. 3 కోట్ల నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ కార్పోరేట్ సంస్థలకు ధీటుగా వసతి గృహాన్ని నిర్మించి పిల్లలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. గ్రామాలలో ఉన్న ఇబ్బందులు సానుకూల దృక్పథంతో పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా విద్యా సంస్థలు ఉన్న జిల్లాలో మన ఖమ్మం 2వ స్థానంలో ఉందని అన్నారు. బీసీ హాస్టల్ నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలని, ప్రాథమిక దశ నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు నిరంతరం పర్యవేక్షి ంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 170 మంది విద్యార్థులు చదువుతున్నారని, రాబోయే విద్యా సంవత్సరంలో ఆ సంఖ్య 300కు చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. పురందర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రఘునాథపాలెం ఎంపిడివో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, ఖమ్మం ఆత్మ చైర్మన్ దరిశాల చిన్న వెంకటేశ్వర్లు, వి వెంకటాయపాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదబాబు వైస్ చైర్మన్ శ్రీను వాసరావు,, కాంగ్రెస్ మండల కన్వీనర్ డీప్ల నాయక్ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ స్వగృహ ప్రాజెక్టు కొనుగోలు చేసిన తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్స్

**స్వగృహ కార్పొరేషన్ కు రూ. 87.41 కోట్ల ఆదాయం**

**ఖమ్మం, సెప్టెంబరు8, ప్రభాత వార్త**

రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కు చెందిన జలజ టౌన్ షిప్ విక్రయ ప్రక్రియ సోమవారం నాడు ముగిసింది. ఈ సుమారు 9.5 ఎకరాల విస్తీర్ణంలో 8 టవర్లుగా నిర్మించిన ఈ టౌన్ షిప్ ను తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సహకార గృహ నిర్మాణ సంఘం రూ. 87.41 కోట్ల కు కొనుగోలు చేసిందని రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం తెలిపారు.

ఈ టౌన్ షిప్ విక్రయానికి సంబంధించి రెండు నెలల క్రితం నోటిఫికేషన్ ద్వారా ఆసక్తి ఉన్న ఉద్యోగ సహకార సంఘాలు, బిల్డర్లు, డెవలపర్స్ ఇతరత్రా గ్రూప్ హౌసింగ్ పై ఆసక్తి ఉన్న సంస్థల నుంచి రూ. 5 కోట్ల ఇఎండి గా నిర్ధారిస్తూ దరఖాస్తులను ఆహ్వానించారు. చదరపు గజానికి నామమాత్రంగా రూ. 1150/ ధరను నిర్ధారించి, ఒకటి కంటే సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన పక్షంలో లాటరీ ద్వారా కేటాయించాలని నిర్ణయించారు. అధికారుల సమక్షంలో సోమవారం నాడు ఖమ్మం జలజ టౌన్ షిప్ లో నిర్వ హించిన ప్రక్రియలో నిర్ణీత నమూనాలో దరఖాస్తు చేసుకున్న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వారికి కేటాయించినట్లు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ తెలిపారు. ప్రస్తుత ఏదులాపురం మున్సిపల్ పరిధిలోని పోలేపల్లిలో నిర్మించిన ఈ ప్రాజెక్టులో 576 ఫ్లాట్లు అసంపూర్తిగా ఉన్నాయని, వీటి నిర్మాణం పూర్తి అయితే ఈ టౌన్ షిప్ ఖమ్మం లో ఒక ల్యాండ్ మార్క్ గా రూపొందుతుందని ఆయన పేర్కొన్నారు.

# పోయింది గోరంత.. చెప్పేది కొండంత.!

**చోరీ కేసుల్లో పోయిన సొత్తు కంటే రెండు రెట్లు అధికంగా చెబుతున్న ఫిర్యాదు దారులు.**

**ఓ కేసులో రోల్డ్ గోల్డ్ చోరీకి గురైతే అసలు బంగారం పోయిందంటూ ఫిర్యాదు.**

**నిందితుల నుంచి రికవరీ కి నానా పాట్లు పడుతున్న పోలీసులు.**

**ఇక తప్పుడు లెక్కలు చెప్తే చట్టపరమైన చర్యలు తప్పవు. ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి.**

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.**


**చోరీ కేసుల్లో నిందితుల నుంచి చోరీ సొత్తు రికవరీ చేసే పోలీసులకు ఇప్పుడు కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. చోరీలకు పాల్పడిన నిందితులను అదుపులోకి తీసుకొని వారిని విచారించే సమయంలో ఫిర్యాదు దారులు చెబుతున్న విషయాలకు, చోరీకి పాల్పడిన నిందితులు చెబుతున్న విషయాలకు అసలు సంబంధం లేకుండా పోతుందని పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. ఓ ఇంట్లో రెండు తులాల బంగారం చోరీకి గురైతే 20 తులాల బంగారం చోరీ గురైందని ఫిర్యాదుదారులు పోలీసులకు చెబుతున్నారు.**

ఆ ఇంట్లో చోరీ చేసిన వ్యక్తి పోలీసులకు పట్టుబడితే 20 తులాల బంగారం రికవరీ కోసం ఎంత ప్రయత్నించినా అది సాధ్యపడటం లేదు ఎందుకంటే అతడు చోరీ చేసింది రెండు తులాలు మాత్రమే. ఇలాంటి ఘటనలు ఇటీవల చాలానే చోటు చేసుకుంటున్నాయి. తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న నిందితులు చోరీ చేసే బంగారు వస్తువులు వెండి వస్తువులకు అధికంగానో, రెండు మూడింతలుగానో ఫిర్యాదుదారులు మార్చి చెబుతుండడంతో కేసు నమోదైన అనంతరం వాటి ని రికవరీ చేసేందుకు పోలీసులు నానా తంటాలు పడుతున్నారు. ఇటీవల ఖమ్మం నగరంలో ఓ ఇంట్లో రోల్డ్ గోల్డ్ వస్తువులు చోరీకి గురైతే 10 తులాల బంగారు వస్తువులు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదులు అందిన సంఘటనలు ఉన్నాయి. ఒక్కోసారి చోరీకి ప్రయత్నించి ఎలాంటి విలువైన వస్తువులు పోకపోయినా.. తమ ఇంట్లో భారీ బంగారం డబ్బు దోచుకుపోయారని ప్రచారం చేసుకోవడం, పోలీసులకు ఫిర్యాదు చేయడం వంటి ఘటనలు వెలుగు చూసాయి. అయితే ఇదంతా ఎందుకు జరుగుతుందనే పరిశీలనకు వస్తే.. పోలీసులు పోయిన వస్తువులలో సగమే రికవరీ ఇస్తారనే ప్రచారం.. గత కొంతకాలంగా సామాన్య ప్రజల్లో చోటు చేసుకున్నట్లు ప్రచారం సాగుతోంది.

**తప్పుడు లెక్కలు చెబితే చట్టపరమైన చర్యలు. ఏసిపి రమణమూర్తి**

ఇటీవల ఖమ్మం నగరంలో పలు చోరీ కేసులు నమోదయ్యాయి. వాటి విచారణ అనంతరం పలు ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఫిర్యాదు దారులు తమ ఇంట్లో చోరీకి గురైన సొత్తు పోయిన దానికంటే ఎక్కువ చెబుతుండడం, రోల్డ్ గోల్డ్ వస్తువులు పోతే, అసలు బంగారమని పోలీసులను నమ్మించడం వంటి ఘటనలు జరిగాయి. ఇలాంటి వాటిపై ఇక చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. నిజంగా చోరీ జరిగితే తమ వస్తువులు ఎన్ని పోయాయో అన్నే చెప్పాలి గాని దానికి రెండింతలు మూడింతలు కల్పి చెప్పడం చట్ట ప్రకారం నేరం. ఫిర్యాదు దారులు చెబుతున్న విషయాలను పరిగణలోకి తీసుకునే తాము విచారణ చేపడత్నా, వారు అసలు విషయాన్నీ దాచడంతో కేసు పరిష్కరించడంలో ఆలస్యం అవుతుంది. చోరీ చేసిన నిందితులు ఎంత ఎంత చోరీకి పాల్పడతారో ఆధారాలతో సహా వెలికి తీస్తాం..

తప్పుడు ఫిర్యాదుల వల్ల చట్ట పరంగా సమస్యలు ఏర్పడతాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు ఇకనుండి లోతుగా అన్ని ఆధారాలు సేకరిస్తాం. పోయిన బంగారు వస్తువుల బిల్లులు, వాటి తాలూకా నగల ఫోటోలు, అవి ఎన్ని గ్రాములు అనే నిర్ధారణ లోతుగా విచారణ చేస్తాం. ఇకనుండి తప్పుడు లెక్కలు చెప్తే వారిపై కూడా చట్ట ప్రకారం చర్యలు చేపట్టేందుకు వెనుకాడం



## ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలలో మల్లి బాబు యాదవ్

కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాత వార్త:
ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదినం ను పురస్కరించుకొని మాజీ జెడ్పిటిసి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులతో భారీగా ఇల్లందు క్యాంప్ ఆఫీస్ కి సోమవారం చేరుకొని ఎమ్మెల్యేకు,సతీమణి లక్ష్మి కి శాలువా కప్పి బొకే ఇచ్చి



జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఆనందోత్సాహాలతో పండుగలాగా సంబరం



జరుపుకున్నారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి ఎమ్మెల్యేగా రెండుసార్లు,జడ్పీ చైర్మన్ గా, వివాదరహితుడు గా,నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన కనకయ్య కు తెలంగాణ ప్రజల ఆరాధ్య దేవత సమ్మక్క సారలమ్మ తల్లి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాల ని, ఇంకా ఉన్నత పదవులు అలంకరించాలని,ఎమ్మెల్యే అందుబాటులో లేనప్పుడు లక్ష్మీ అండదండలుగా ఉంటున్నారని,వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటు న్నానని,ఇలాంటి పుట్టినరోజు లు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లుగా మల్లి బాబు యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ నరసింహ నాయక్,బడుగు సాంబమూర్తి, మండల రాము,భార్గవ్, దానియేలు,షేక్ జానీ, పి ఎ. రాజేష్,మేకల శ్యామ్, తాటి బిక్షం, భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, శీలం పుల్లయ్య, బాధావత్ నాగరాజు,గుగులోతు రవి, మేకల మల్లికార్జునరావు,బొడ్డు లక్ష్మీ నారాయణ,బట్టు రాము, సాయి,మేకల మల్లికార్జునరా వు తదితరులు పాల్గొన్నారు.

### కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**

కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:
కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలను సోమ వారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ టీం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే కనకయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా మండల పరిధిలోని గ్రామాలల్లో కూడా గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మె ల్యే జన్మదిన వేడుకలను కోలాహలంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు. ప్రజా పాలన ప్రభుత్వం,ఎమ్మెల్యే కోరం కనకయ్య నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు,ప్రగతినిఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షు లు గింజల నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య,మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మ య్య, బొడ్డు లక్ష్మీనారాయణ,మాజీ ఎంపీపీ మాలోత్ సరిరాం నాయక్, కొండా యుగూడెం సొసై టీ అధ్యక్షులు ధనియాకుల హనుమంత రావు,మండల కాంగ్రెస్ నాయకులు దేవేండ్ల రామకృష్ణ,వరికొల్లు సైదులు,



## కేశగాని నాగయ్య చిత్రపటానికి నివాళులర్పించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :
కామేపల్లి యువజన కాంగ్రెస్ నాయకులు గండు సాగర్ మామ కేశ గాని నాగయ్య చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్



రెడ్డి గోపాల్ రెడ్డి సోమవారం పూలమాలవేసి నివాళుల ర్పించారు.నాగయ్య దశదిన కార్యక్రమంలోపాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.నాగయ్య మృతి తీరని లోటు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బాధిత కుటుంబీకులు, స్థానికులు పాల్గొ ని నాగయ్యకు నివాళులర్పించడం జరిగింది.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

కూసుమంచి, సెప్టెంబర్ 8 (ప్రభాతవార్త) :
జీళ్లచెరువు రూరల్ ఫీడర్ పరిధిలో 11కేవీ లైన్ కింద పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించే క్రమంలో మంగళవారం 33కేవీ జీళ్లచెరువు సబ్ స్టేషన్, కూసుమంచి సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఏఈ డీ అశోక్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అంతరాయం వల్ల గోపాలరావుపేట, మునిగేపల్లి, జీళ్లచెరువు గ్రామాలలో వ్యవసాయ బావులకోసం ఏర్పాటు చేసిన లైన్లలో సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. ఈ అంతరాయం ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఉంటుందని, అనంతరం విద్యుత్ సరఫరా యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. వినియోగదారులు, రైతులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

## స్థానిక ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి

**ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి**

**ఎంపీడీవో జి.రవీందర్**

కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:
కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో సోమవారం స్థానిక సంస్థల ఎన్ని కల ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఎంపీడీవో జి.రవీందర్ మండల పరిధిలో ని రాజకీయ పార్టీల నాయకులతో ప్రత్యేక



సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించా రు.ఓటర్ల జాబితాపై ఏవైనా అభ్యంతరా లు ఉంటే తెలియజేయాలని ఎంపీడీవో రవీందర్ సూచించారు.పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,ఎన్నికల నిర్వహణపై చర్చించా రు.ఎన్నికలు సజావుగా జరిగేలా అంద రూ సహకరించాలని కోరారు.ఈ సమావే శంలో మండల కాంగ్రెస్ నాయకులు నల్ల మోతు వెంకట నరసయ్య, బి ఆర్ ఎస్ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య,బిజెపి మండల అధ్యక్షులు జర్పల రామారావు,సిపిఎం జిల్లా నాయ కులు దుగ్గి కృష్ణ,టిడిపి మండల నాయ కులు అజ్మీర హరినాయక్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నేత ఎన్ని రాకేష్, మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ తన్నీరు నరేందర్,సీనియర్ అసిస్టెంట్ మైలవర పు సాంబశివరావు తదితరులు పాల్గొన్నా రు.

## స్వచ్ఛ హరిత రేటింగ్ పూర్తి చేసుకోవాలి

గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త
మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో స్వచ్ఛ్ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసుకోవాలని ఎమ్మీఓ రవికుమార్ కోరారు.

## ముచ్చర్ల జాస్తిపల్లి పాఠశాల విద్యార్థుల అవస్థలు తొలగించేందుకు చర్యలు

**బురద మయంగా ఉన్న ఆవరణంలో మట్టితో చదును చేసేందుకు గాడేపల్లి రవి, ట్రాక్టర్ల యజమానులు కృషి**

కామేపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:
కామేపల్లి మండల పరిధిలోని ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ ప్రాథమిక





పాఠశాల ఆవరణం వర్షాలకు బురదమయంగా మారడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో యువజన కాంగ్రెస్ మండల నాయకులు గాడేపల్లి రవి,స్థానిక గ్రామాల ట్రాక్టర్ యజమాన్యు లు స్పందించి 50 ట్రిప్పుల మట్టిని గుంతల మాయంగా ఉన్న ప్రాంతంలో సోమవారం పోశారు.మిగిలిన ప్రాంతంలో కూడా నీరు నిల్వ లేకుండా మట్టి పోయా లని విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కోరారు.ఈ విషయమై మరికొందరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## విద్యుత్‌ఘాతానికి గురై లైన్‌మెన్ నాగార్జున మృతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :
భద్రాచలం పట్టణ సమీపంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలోని గుండాల సచివాలయం విద్యుత్‌లైన్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న మర్యం నాగార్జున (37) ఆదివారం సాయంత్రం వెంకటరెడ్డిపేట నందు విధుల్లో భాగంగా విద్యుత్ లైన్ సరిచేస్తుండగా విద్యుత్‌ఘాతానికి గురయ్యాడు. సమీప ప్రజలు గమనించి హుటాహుటిన వైద్యం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ మేరకు ఎటపాక ఎస్సై అప్పలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష

గూడూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త
మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి మండలంలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై సోమవారం మండలానికి చెందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ సత్యనారాయణ తెలిపారు. మండలంలోని 17 ఎంపిటిసి స్థానాలు, ఒక జెడ్పీటీసీ స్థానానికి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన షెడ్యూలు మేరకు మండలంలో 88 పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఈనెల 6న పబ్లిక్ ప్రకటన చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఎంపిటిసి స్థానాల వారీగా ఓటర్ల జాబితాలను కూడా పబ్లిష్ చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎస్ఇసి షెడ్యూలు ప్రకారం ఈ ప్రక్రియపై అభ్యంతరాల స్వీకరణ అనంతరం సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించినట్లు ఎంపిడిఓ తెలిపారు.

